16 పేజీలు సంపుటి 6 సంచిక 17 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 16-2-77 1 రూపాయి

కాగడా

హీరో కృష్ణకు కాగడా హెచ్చరిక
నేలకి పోయేదంతా నెత్తికే! ఏంఖ
అక్కినేని చక్రధారి: ఘాటైన సమీక్ష
కర్ణ కురుక్షేత్రం : భానుమతి బా



శోబన్ పకటన:బాహాడూనవలమేకాకద

కొత్త సంగతులు

లేనిపోనితలనొప్పి: అనవసరంగా యిరుక్కున్నా: నిజానికి నాకేమిసంబంధం కురుక్షేత్రంతో? - కృష్ణ

శోభన్‌బాబు దగ్గర గౌరవ ఉద్యోగిగా స్నేహితుడుగా శ్రేయోభిలాషిగా వుంటున్నారొకాయన. ఆయనకు కృష్ణకూడా చాలా చనువు. ఇద్దరూ (ఆయనా కృష్ణా) వుండగా కృష్ణ యింటికి వెళ్ళాడు యీ మధ్య కాగడాశర్మ. ఏవో చర్చ ప్రారంభమైంది. "మీరిద్దరూ యీ జనరేషన్ హీరోలు. నిజానికి మీమధ్య విభేదాలులేవు. రావు. కాని కురుక్షేత్రం విడుదలసందర్భంలో ఏవో ఏవేవో జరిగాయి. అవిమీరిద్దరూ మరచిపోయి ఒకటిగానేవుండాలి" అన్నారు ఆపెద్దమనిషి. (ఏ వివాలు వచ్చాయో ఏంజరిగిందో గత సంచికలో శోభన్‌బాబుతో పరకాయప్రవేశంలో పాఠకులు చదివారు)

"అసలు మీకెందుకీ తలనొప్పి? కురుక్షేత్రం దేనికి మీకు? హాయిగా ఏ పండంటి కాపురాలో తీసుకోవచ్చుగా పది! సాటి హీరోల్ని బుక్ చేసుకోవడమూ—ఆ తర్వాత వాళ్ళ యిన్ని అక్షింతలు వెయ్యడమూ ఏమీబాగుండలేదు నాకు" అన్నాడు కాగడాశర్మ కృష్ణతో.

కృష్ణ చిన్నగానే అరిచాడు—"ఎవడండీ కురుక్షేత్రం తీసింది? నేను తీశానా?— నాకేం సంబంధం అసలు? శోభన్‌బాబును నేను బుక్‌చేశానా? నాకేం ఖర్మండి యిదంతా?"

ఆశ్చర్యపోయాడు కాగడాశర్మ!

"అంజనేయులుగారూ ప్రసాద్‌గారూ కురుక్షేత్రం తియ్యాలనుకున్నారు. నన్ను అర్జునుడుగా వెయ్యమని అడిగారు. అర్జునుడి వేషం ఏమిటో ఎలా వుంటుందో కృష్ణుడి ముందు, నాకు తెలుసు. నేను చెయ్యను పొమ్మన్నాను. అదీ జరిగింవసలు. మీకు తెలుసా"— ప్రశ్నించాడు కృష్ణ కాగడాశర్మని!

"కాదుకాదు, మీరుచెయ్యాలి. శోభన్‌బాబు ఒప్పుకున్నాడు. రెండు పాత్రలకీ యింపార్టెన్సు వుంది" అన్నారు తర్వాత. పూర్వం నుంచీ ఆంజనేయులు గారితో నాకున్న అనుబంధం కాదనలేక నేను అర్జునుడుగా ఒప్పుకున్నాను. నిర్మల సుభద్రగా ఒప్పుకుంది. ఇంతకుమించి కురుక్షేత్రంతో నాకేం సంబంధం?"—యీసారి గట్టిగానే అడిగారు కృష్ణ కాస్తఆవేశంతో. ఇదంతా యిలాగే జరుగుతుందని శర్మకి తెలుసు. కాని ఎప్పుడూ అడగలేదు.

"మీకే సంబంధమూ లేనినాడు, మీరు కేవలం ఒకపాత్ర చెయ్యడానికే ఒప్పుకున్ననాడు, మాధవీసంస్థ, మాధవీ పద్మాలయా ఎలా అయింది?" "ఎవరైనా నమ్మాలా మీరు చెప్పేజవాబు"—అడిగాడు కాగడాశర్మ!

"ఇంకొకళ్ళ నమ్మకాలతో నాకు పని లేదు. నేనేమిటో మీకు తెలుసు. ఆతర్వాత ఆంజనేయులుగారు నన్నడిగారు 'పద్మాలయ'నుకూడా కలుపు కుంటాం బిజినెస్ బాగుంటుందిఅని. ఒప్పుకున్నాను. అందులో నాది పావలాలేదు భాగం. చివరికి నాకూ నిర్మలకూ రావలసిన రిమ్యూనరేషన్ కూడా ఒదులుకుని కష్టపడ్డాం ఒప్పుకున్నందుకు!" కృష్ణజవాబు!

"ఎందుకు ఒదులుకుని కష్టపడ్డట్టు?" అడిగాడు శర్మ.

"ఒదులుకోక! ఏం చేసేది! మాధవీ సంస్థ ఎప్పుడైతే మాధవీ పద్మాలయగా మారిందో ఎప్పుడైతే నేనందులో నటిస్తున్నానో అప్పుడే ప్రారంభించేశారుగా మీరంతా అది రామారావుగారి చిత్రమనీ యిది కృష్ణ చిత్రమనీ? ఆ కలర్ వచ్చేశాక నిజంగా యిరుక్కుపోయాను. నాకు సంబంధం లేదని చెప్పనా? వుందని చెప్పనా? ఏం చెబితే ఎవరు నమ్ముతారు ఆ తర్వాత! అందుకే ఆ చిత్రం విడుదల అన్నది నానెత్తిమీద పెట్టుకున్నాను శివుడు హాలాహలం స్వీకరించినట్టుగా" — ప్రశ్నలు లేకుండానే చెప్పుకుపోయాడు కృష్ణ!

"ఏరియాలు కొనుక్కున్న వాళ్ళందరూ నామీదకువచ్చిపడ్డారు "మీరున్నారనీ మీరు పూర్తిచేసిస్తారనీ నమ్మి తీసుకున్నాము. మేము ఇవ్వవలసింది యిచ్చేశాం, చిత్రం పూర్తయే పొజిషన్‌లేదు"అని! కురుక్షేత్రం నా చిత్రంకాదు. నాకుతెలుసు. అది విడుదలయినా కాకపోయినా నా బాధ్యత లేదు, అది నిర్మాతలకీ తెలుసు. కాని నేను యిలా చెబితే నమ్మని వాతావరణం ఏర్పడిపోయింది. పత్రికల పబ్లిసిటీ నన్ను రెస్పాన్సిబుల్ మనిషిని చేసేసింది!. అప్పుడు నిర్మాతల్నీ కొనుక్కున్న వాళ్ళనీ కూర్చోబెట్టి అడిగాను "చిత్రం పూర్తి ఎలా అవుతుంద"ని! నిర్మాతలు అయిదేళ్ళకు బదులు యిరవై ఏళ్ళు రాసిచ్చేస్తామన్నారు పూర్తి అయే మార్గం వుంటే.

(తరువాయి 14వ పేజీలో)



సంపాదనలో పడ్డ తర్వాత ఎంతసంపాదించినా చాలదు తారలకు. రాత్రీ పగలూ రెట్టి వుండదు పాపం రూపాయల రాసులు కళ్ళముందు కలకల్లాడుతుంటే. నిన్న మొన్నటి చిన్నపిల్ల రోజారమణి ఎందుకింత తొందరగా గిడసబారి పోయిందన్న దానికి జవాబు "అంబాడోళ్ళ రాందాసు" లో లభిస్తుందేమో చూద్దాం!

సమీక్ష

అంజలీదేవి తల్లి: శోభన్‌బాబు కొడుకు: కష్టాలు మామూలే: లక్ష్మి హైలైట్ 'యీతరంమనిషి'లో:

శ్రీమతి అంజలీదేవి తల్లి. శోభన్‌బాబు కొడుకు. ఈకాస్తా చెబితే చాలు పాఠకులకు అర్థమై పోయివుంటుంది సగం కథ! వాళ్ళు పేదవాళ్ళు కావడం, తల్లి సంపాదించి కొడుకుని చదివించడం, ఆ కొడుకు మనస్తత్వాన్ని (మంచిగుణాల్ని) తల్లే అనుమానించడం, ప్రేమించిన మేనమామ కూతురు అపార్థాలు చేసుకోవడం, ఇంతవరకూ మామూలే అటూ యిటూగా ఆయిద్దరూ నటిస్తున్న అనేక చిత్రాల్లో. రాగాపోగా 'ఈతరంమనిషి' అనే యీ చిత్రంలో హైలైట్ (కాస్త) లక్ష్మి. పెళ్ళికాకముందే పెళ్ళి కావలసిన వాడివల్ల గర్భవతి అవుతుంది. తర్వాత ఆమొగుడు కాస్తా హరీ అనగా రావు గోపాలరావు (పురుషత్వంలేనివాడు) పెళ్ళాడతాడు. గోపాలరావు లక్షాధికారి. సమాజం దృష్టిలో తనకు భార్యగాబ్రతకమనీ అవసరాన్నిబట్టి రహస్యంగా సుఖాలు పొందవచ్చుననీ చెప్పేస్తాడు త్యాగధనుడిలా! సుఖమెరుగని లక్ష్మి యింట్లో బిడ్డకు టీచరుగా వచ్చిన శోభన్‌బాబు మీద పడడం (ఒక ఉద్రేకసమయంలో) అతగాడు నీతులు చెప్పడం, చివరికక్కడే చేరి (తన "నిజాయితీ"ని ప్రదర్శించడం కోసం) గొప్పవాడుకావడం, వాళ్ళిద్దరిమధ్యా మామూలు అభిమానం తప్ప 'శారీరక స్నేహం' లేకపోవడం, నేనిల్లా అనుకున్నానంటే నేనల్లా అనుకున్నానని పాత్రలన్నీ ఎవరికి తోచినట్టు వాళ్ళు లెంపలు వేసుకోవడం, యిదంతా యిందులోని కథా కథనం! చివరికి 'శుభం' మామూలే!

ఇందులో శోభన్‌బాబు చేసింది ఏదీలేదు. జయప్రద కొన్నిరకాల దుస్తులు ధరించకుండా వుండడం ఎంతైనాఅవసరం. లక్ష్మి యౌవన మదంలో ఆ ఎక్స్‌ప్రెషన్స్‌తో తృప్తిపడే హీరోయిన్‌గాకాకుండా ప్రౌఢగా కనిపించి రసాభాసచేసింది. కొన్ని సీన్సులో ఆమె హైర్‌డ్రెస్ అసహ్యంగా వుంది.

సోగ్గాడు తర్వాత సోభన్‌బాబుకు చెప్పుకోదగ్గ హిట్స్‌లేవు. ఇదీ ఆకోవకుచెందిందే. కొన్నాళ్ళు పత్రికలకు స్టేట్‌మెంట్సూ హీరోయిన్లమీద మమకారాల రాతలూ మానేసి శోభన్‌బాబు కేవలం కథలమీదా పాత్రలమీదా కాన్‌సెన్‌ట్రేట్ చెయ్యాలి!

ముఖచిత్రాలు : డి. వి. యస్. వారి 'జీవితనౌక' లో జయప్రద : అమ్మతావారి ఈనాటి యీబంధ మేనాటిదో' లో జయప్రద

పరకాయ ప్రవేశం

నమస్కారం భానుమతిగారూ!

నమస్కారం. శర్మగారా! చాలాకాలమైంది కనుపించి. అంతా బాగున్నారా? పేపరెలావుంది, చూస్తూనేవున్నాను. బాగుంటోంది. బాగుండకేమౌతుందిలెండి! కాగడా శర్మగారా మజాకా? ఏమిటి—ఏం పిక్చర్లు చూశారు? ఎలా వున్నాయి? పరిశ్రమ ఎల్లావుంది? అన్నట్టు—అసలు విషయం—చక్రధారి సంగతేమిటి? వున్నట్టా పోయినట్టా? అదేదో సినిమాట "రమ్" సినిమా అంటున్నారు జనం — అదే అనుకోండి రంభ ఊర్వశి మేనక, అదెలావుందిట? నాపిక్చరు "మనవడికోసం" పూర్తయిపోయిందనుకోండి. రామానాయుడిగారి సావాసగాళ్ళెప్పుడు?....ఏమిటికథ? పిల్లలెలావున్నారు?

పేపరుబాగుంది. నేనూ బాగున్నాను. అంతా బాగున్నాం. చాలా పిక్చర్లు చూశాను. దాదాపు అన్నీ బోరుగానే వున్నాయి, వుంటున్నాయి. మీ 'మనవడికోసం' పూర్తయిపోయిందన్నారుగా. అదీ చూస్తాను. బాగుండచ్చు. బాగుండకపోవచ్చు. రంభ ఊర్వశి కలక్షన్లు ప్రస్తుతానికి బాగానే వున్నాయి. టాక్ మాత్రమే ఛండాలంగా వుంది. చక్రధారి టాక్ కూడా బాగుండలేదు. యాభై రోజు లంటున్నారు. ఇందిరాగాంధీ ఎన్నికలు ఎనౌన్స్‌చేసింది. జగ్‌జీవన్‌రామ్ రాజీనామాచేశాడు. రకరకాల పార్టీలు కలిసిపోతున్నాయి. కొన్నిచోట్ల విడిపోతున్నాయి. సంజయ్‌గాంధీ కొంచెం తగ్గినట్టు కనిపిస్తున్నాడు, జయసుధకి మార్కెట్ బాగావుంది, సావాసగాళ్ళు పూర్తయిపోయింది. కర్ణ కురుక్షేత్రమూ కూడా యావరేజిలోకి వచ్చేశాయి!

ఆపండి! ఆపండి! ఏమిటాస్పీడు చెప్పేదాన్లో ఒకదానికీ మరోదానికి సంబంధం లేకుండా! ఏదైనా ఫ్లెయిట్‌కి పోవాలా? టైమ్‌అయిపోతోందా?!

లేకపోతే మీరడిగిందెలావుంది — వరద గోదావరిలా వేసేశారు ఒకదానికీ ఒకదానికీ సంబంధంలేకుండా సవాలక్షప్రశ్నలు ఒకే ఒక్క గుక్కలో?!

అది నాకలవాటన్నది మీకు తెలుసుగా? మీదగ్గరకు వచ్చాక మీ స్పీడూ మీ భాషా కాకుండా నాకు మాత్రం యింకో మామూలు ధోరణి ఎలా మిగుల్తుంది? ఇంతకీ నేను వచ్చింది మీతో పరకాయ ప్రవేశానికి! మీరే నన్నడిగేస్తే ఎలా! నేనేమి అడగ్గలను యింక!

చంపారు—నామీద పడ్డారా యిప్పుడు మీ పరకాయ ప్రవేశాలు పాడుగాను! కాని చాలా బాగుంటున్నాయి. ఎవర్ని గురించి రాసినా అదే భాష అదేభావం అదేమనస్తత్వంకనిపిస్తున్నాయి. మొన్న శోభన్‌బాబుతో పరకాయప్రవేశం చదివి నవ్వలేక చచ్చాను. మీరుకృష్ణమనిషిఅని అతగాడి చేతచెప్పించిఆడికూడా లోకం అంటోంది అని చెప్పించి, లోకం జయలలితకూనీకూసంబంధంఅనికూడా అంటోంది అని ముడిపెట్టేశారే—ఏం మనిషండి బాబూమీరు!

అదిసరే! మీ "మనవడికోసం" మీకు సంతృప్తిగా తయారైందా!

తయారవక! నా చిత్రాలకేమండీ కళాఖండాలు. భానుమతి భానుమతేగదా— చచ్చినావెయ్యే బ్రతికినావెయ్యే ఏనుగ!



నల్లపూసల తాడు కనిపిస్తోంది గనుక యీ పిల్లకు పెళ్ళయిందని ఒప్పుకుని తీరాలి మనం. సొంత మొగుళ్ళు సాధారణంగా అవసరం వచ్చినప్పుడు అదేదో తీర్చేసుని లేచిపోతారేతప్ప యింత అనురాగంగా క్రమక్రమంగా పైకి ఎగబ్రాకలేరు. ఆమెకూడా ఆతర్వాత జరగవలసిన దానికోసం అంత చక్కని తీపి చూపు పారెయ్యదు; మొగుడు కాలేజీకిపోయాక కాలేజీకి ఎగ్గొట్టిన విద్యార్థి ప్రదర్శిస్తున్న దుర్బుద్ధాయిది అన్న అనుమానానికి అవకాశంలేకపోలేదు వ్యవహారంచూస్తుంటే, ఏమైనా సావాసగాళ్ళలో చూస్తారుగా ప్రేక్షకులు యీసంఘటన ఏమిటో!!

అంతవరకూ బాగానేవుందిగాని మీరు మాత్రం యిలా ఏనుగులా ఎదిగిపోతుండడం మాత్రమే బాధగావుంది. కొస్త సన్నబడకూడదూ పూర్వంలా! చూడాలనివుంది?

ఏం చూస్తారు?

సన్నబడ్డప్పుడు కనిపించే మీ సుతిమెత్తని విగ్రహాన్నీ ఎత్తు పల్లాల్నీ!

ఆ! ఆ! పొగడండి పొగడండి. ఎంత పొగిణ్ణా నేను సన్నబడేదీలేదు మీరాశించినవి దొరికేదీలేదు! ఎత్తులూ బరువులూ పల్లాలూ తెగరాసేరాసి గ్లామర్ తెగపెంచేసుకుంటున్నారు నున్నగా నాజూగ్గా!పైగా బుకాయింపొకటివచ్చింది అదనంగా!

ఎత్తులూ బరువులూ తెగరాసుకుంటే గ్లామరొచ్చేస్తుందా మగాళ్ళకి?

లేకపోతే! యీ హీరోలందరూ ముసలాళ్ళు కారూ? ఎందుకింకా మరి యింత గ్లామర్‌గా బ్రతికేస్తున్నారు! అందులో కూడావుంది కొంత. లేకపోలేదు. అందుకే మీరాతలంటే నాకిష్టం. భావాలు వేరుకావచ్చు....

కర్ణ కురుక్షేత్రాలు చూశారా?

చూశాను.చూశాను. కర్ణలో రామారావుగారి అర్జునుణ్ణీ చూశాను.కురుక్షేత్రంలో మీశోభన్‌బాబు శృంగారమూ చూశాను! ఆడదాన్నెలా పట్టుకోవాలో ఏవైపు నుంచి ఒంచాలో ఒరిగించాలోకూడా తెలియకుండా పోతున్నారు యీకాలపు హీరోలు! అనకూడదుగాని ఒకాయన లక్షలకు లక్షలు తగలేసి బిక్కముఖం వేస్తే, మరొకాయన లక్షలకు లక్షలు తగలేశాడు కొడుకుకోసం! అన్నిలక్షలు తగలేసిన రామారావుగారి "కొడుకుకోసం" సినిమాకంటె బడ్జట్‌లో తీసిన నా "మనవడికోసం" బాగుందంటారు రేపుమీరు! చూడండి?!

లక్షలు తగలేసి 'కొడుకుకోసం' సినిమా తీసిందెవరు?

చెప్పానుగా రామారావుగారని! నాకేం మొగమాటం నా ఖర్మకాలి యింత బ్రతుకు బ్రతికి! "కొడుకుకోసం" కాకపోతే అన్నిలక్షలు తగలేసి అతణ్ణి అర్జునుడుగా వేస్తాంటండీ అతడు మన కొడుకే అయితే!

అబ్బ! చాలా ఘాటుగా వుంది మీకామెంట్! నాకే బాధగావుంది వింటుంటే. అది సరే! చక్రధారి చూశారా? ఎలావుంది మీకు?

ఏంచెప్పను ఖర్మ! అన్నీనాచేతే వాగించేద్దామనుకుంటున్నారు మీరుతప్పించుకుని. కొడుకుని త్రొక్కి చంపిన ఘట్టంచూశాక పాండురంగణ్ణీ ఆభక్తుణ్ణీ కూడా కాల్చిపారేద్దామనిపించిందినాకు. లేకపోతే ఎంత భక్తుడైతేమాత్రం అదేం పారవశ్యం? ఆపేం చిందులు? మీరు తాగుతానంటారే — తాగండి, ఎంత తాగితేమాత్రం, తాగి మీరే తూలి తూలి పడిపోతారేతప్ప అంత కచాపిచీగా తొక్కిపారెయ్యగలరా బిడ్డని! చిత్తుచిత్తుగా తప్పతాగిన వాడికంటె ఘోరంగావుంది ఆభక్తి వాడిభక్తిపాడుగాను! సినిమా రిలీజుకుముందే అడిగాను నేనో పెద్దమనిషిని ఆఘట్టం ఎలా వచ్చిందని. చాలాబాగా వచ్చిందన్నాడు అతగాడు. అప్పుడే అనేశాను అయితే చిత్రం గోవిందా అని! దేవుడి పేరుతో బిడ్డని తొక్కిపారెయ్యడాలూ చేతులు తెగ్గొట్టుకోవడాలూ చూసేరోజులాయివి! రాతియుగంనాటి పైశాచిక ప్రవృత్తి యీనాటి ప్రజల్లోకూడా వూహించారు పాపం పిచ్చివాళ్ళు! ఛా! ఛా!!

మీరు పూజలు చేస్తారే? గుళ్ళకి వెడతారే! ఉపవాసాలూ మౌనవ్రతాలూ కొనసాగిస్తారే? మీరేనా యిలా మాట్లాడుతున్నది?

పూజలు చేస్తే — దేవుడంటే భక్తి వుందనుకుంటే బిడ్డల్ని చంపుకోవాలా? చేతులు నరుక్కోవాలా? పూజలు చెయ్యడానికి కావలసినవి చేతులే— కాళ్ళుకావు! మరీ అడివి మనుషుల కథలైపోతున్నాయి యిప్పుడు మన కథలు!

తెలుగు సినిమాలు యింకేం చూశారు మీరు యీమధ్య?

చూడ్డం మానేశాను, ఒకప్పుడు చూసేదాన్నికాను. అప్పుడు తీసేదాన్ని "అంతా మనమంచికే" వంటి మంచి మంచి సినిమాలు. చూస్తే యింకా మంచివి తియ్యొచ్చుగదాఅనుకునివరసగా చూడ్డం మొదలెట్టానుబయటసినిమాలు. అంతే! అయిపోయాను!—అప్పట్నుంచీనేనో మంచి సినిమా తియ్యాలనుకుంటే వెధవతెలుగుసినిమాలుకొన్నిచూడకూడదని ఒట్టేసుకున్నాను. ఆ మూడు గంటలూ ముక్కుమూసుకుని ఏగుళ్ళో కూర్చున్నా రావచ్చుగా ఓమంచి థాటూ ఓ మంచికథా! మీకు ముక్కాలిపీటమీద కూర్చుని అటో కాలూ యిటోకాలూ వేసి యీడిస్తున్న మంజులమొదళ్ళు చూస్తే మంచి థాట్సు రావచ్చు! నాకలా కాదు, గుళ్ళో కూర్చుంటేనే వస్తాయి! ఎవరి కెక్కడో ఏం చెప్పగలం ఎవరు మాత్రం?

మామంజుల మొదళ్ళకీ, మీ గుళ్ళోదేవుడికీ పోలికా? రామరామ!

ఏం? ఎందుకు రామరామ? మీకు దేవుడు అక్కడే కనిపించవచ్చు. నాకు యింకోచోట కనిపించవచ్చు, ఏదైనా మనం చూసే చూపుమీదా తాదాత్మ్యంలోనే వుంటుంది. రక్తి అనండి ముక్తి అనండి ఏదైనా మన ధ్యాస లోనూ ధ్యానంలోనే కదా వుంటుంది' ఎక్కడ చూసినా వుంటాడు దేవుడు మనం ఎందులోకి ఎలా ఏకాగ్రతగా చూస్తే అలా కనిపిస్తూ! ఎక్కడ చూసినా ఏం చేసినా ఏకాగ్రతముఖ్యం. అదినాకుంది. మీకూ వుంది.

బాగుంది బాగుంది! భక్తిరక్తి కలగలుపు కలుపుకుంటున్నారు రానురాను! పనుంది! మరోసారి కలుస్తాను!

ఎడిటోరియల్

నీతి జాతి : ఏది? ఎక్కడుంది?!

దేశంలో "డిసిప్లిన్" ఏర్పడిపోయిందనీ యింకతనకు "ప్రతి" వుండదనుకునీ వుంటుంది శ్రీమతిఇందిర. ఆ నమ్మకంతోటే చడీచప్పుడూ లేకుండా సడన్‌గా ఎన్నికల ప్రకటన చేసి పారేసి చిట్టచిరకి యిరుక్కుంది ఒక రకం పద్మవ్యూహంలో! ఇందిర ఎన్నికల ప్రకటన ఎంత సడన్‌గా జరిగిందో జగ్‌జీవన్‌రామ్ రాజీనామాకూడా అంత విభ్రాంతి కరంగానే జరిగింది. రాజీనామా చేస్తున్నట్టు సూచనకూడా యివ్వలేదని పలవించింది ఒక విధంగా ఇందిర. ఇండియన్ ఎక్స్ప్రెస్‌లో ఒక కార్టూన్ వచ్చింది. జగ్‌జీవన్ రామ్ 'ఎమర్జన్సీ' అనే పెద్దబండరాయిని పైకెత్తే సరికి దానిక్రింద కనుపిస్తాయి పలురకాల పురుగులూ క్రిములూ! సరిగ్గా అవే జరిగింది ఇందిరకు యింతకాలంగా "భద్రత" కోసం నిలబడ్డ "ఎమర్జన్సీ"ని రిలాక్స్ చేసేసరికి! ప్రభుత్వం ప్రెస్ సెన్సార్ షిప్పును రిలాక్స్ చేసినా చాలా మంది దినపత్రికలవాళ్ళు యింకా అలవాటు పడలేదు కనీసపు స్వేచ్ఛకు! హెడ్డింగులన్నీ రూలింగ్ పార్టీకే యిస్తున్నారు. తిట్లన్నీ ప్రతి పక్షాల్నే తిడుతున్నారు. ఒకప్పుడు "సిండికేట్"ను సమర్థించి, నిలబడలేదనుకున్న ఇందిరను తూర్పారబట్టిన పత్రికలు ఇందిరకు దాసోహమై పోయాయి ఆమె విజృంభణతో! రేపటిఎన్నికల్లో కూడా ఇందిర గెలుపు తథ్యమన్న నమ్మకం పోక ప్రతిపక్షాల్ని తెగతిట్టి పోస్తున్నాయి యిప్పటికీ చిన్నచిన్న హెడ్డింగులతో! రేపు పొరబాటున ప్రతిపక్షాల కూటమి గెలిస్తే మళ్ళీ ప్లేటు ఫిరాయింపుతప్పదు! యీ మానసిక దౌర్భాగ్యాన్ని ఉదయం సాయంత్రం తెగ చదవడానికి అలవాటు పడ్డ ప్రజ ఎప్పటికప్పుడు "కన్‌ఫ్యూజన్" లో పడిపోతూనే వుంది!

జగ్‌జీవన్ రాజీనామా ఇందిర గుండెలమీద కుంపటి అయింది. అమ్మ పుట్టిల్లు సంగతులు పూర్తిగా తెలిసిన మేనమామ వీధిని పడ్డాడు వివిధగాథలతో కథలతో. ఛస్తే ఒకటి కావనుకున్న రకరకాల ప్రతిపక్షాలు ఒకటిగా మారిపోయి సర్ప వ్యూహం సర్పంలాగ ఎదురుతిరిగి బుసలు కొడుతుంటే అర్థంకాక దిక్కులు చూడవలసిన పరిస్థితి ఏర్పడిందిప్పుడు! అఫెన్స్‌కు అవకాశాలు లేని పరిధిలో డిఫెన్స్‌లో పడిపోయింది! తన "ఎమర్జన్సీ"ని సమర్థించుకోవాలి. సడన్‌గా "ముందుకు దూకేసిన" కొడుకును సమర్థించుకోవాలి! ప్రజాస్వామ్యం చచ్చిపోయిందని గొంతు చించుకుంటున్న ప్రత్యర్థులను కాదని ప్రజలు, ప్రజాస్వామ్యంకోసమే ఆమె "ఎమర్జన్సీ" ని డిక్లేర్ చేసిందని నమ్మించాలి. ఎన్నో ఎన్నోవున్నాయి ఇప్పుడు ఇందిర సమస్యలు! ఈ పరిస్థితుల్లో వున్నట్టుండి హరీ అన్నారు రాష్ట్రపతి. దేనికైనా "సరి" అనేవాడులేడింక!

పరస్పర విరుద్ధమైన అనేక పార్టీల కలయికను ఇందిర గర్హిస్తోంది. కాని ఒకప్పుడు తనుగా తూర్పారబట్టిన దేశద్రోహుల పార్టీతో (కమ్యూనిష్టు పార్టీ) పొత్తు కలుపుకుంటోంది! ఒకప్పుడేకాదు, నిన్నా మొన్నాకూడా వాళ్ళు ఎంతటిదేశద్రోహులో మళ్ళీ మళ్ళీ సమగ్రంగా వివరించారు ఇందిరాగాంధీ సంజయ్ గాంధీలు! ఇంతలోనే ఆ ఉపన్యాసాలకు "తూ—నాబొడ్డు" చెప్పేసి కొన్నిచోట్ల ఎన్నికల ఒప్పందాలు చేసేసుకుంటున్నారు! ఒప్పందాలు కుదిరిన రాష్ట్రాల్లో కమ్యూనిష్టులు కాంగ్రెసును బలపరచి ప్రసంగిస్తారు. ఒప్పందాలు కుదరని రాష్ట్రాల్లో, ఇందిరకు వ్యతిరేకులతో చేతులు కలిపి కాంగ్రెస్‌ను తిట్టిపోస్తారు! ఆహా! ఏమి అందంగావుంది యీ "రాజకీయాల నీతి!" ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు ఒక్కరే అనగలిగరు "మాకు కమ్యూనిష్టుల సపోర్టు అక్కర్లేద"ని.. అంతవరకూ ఆంధ్రులమైన మనం ధన్యులం!

జనసంఘం మతోన్మాదులపార్టీ అంటోంది కాంగ్రెస్. డి.ఎం.కె.ను అవినీతిపరుల పార్టీగా చిత్రిస్తోంది దానినాయకుల్ని "అపరాధులు"గా నిరూపిస్తూ. మార్క్సిస్టుల్ని కమ్యూనిష్టులంత "మంచివాళ్ళ"గా ఒప్పుకోవడంలేదు! "సోషలిజం" తమకే గుత్తాధికారంగనుక సోషలిష్టుపార్టీని గర్హించకతప్పదు! వేరొక సిద్ధాంతానికి ముడిపడ్డ ఆర్.ఎస్.ఎస్‌ను ఎలాగూ నిషేధించింది "సెక్యులర్" ప్రభుత్వం గనుక! ఇన్ని పార్టీలూ ఒకటై ఉరకబోతున్న సమయంలో ఏంచెయ్యాలో తోచక తల్లడిల్లిపోతోంది!! ఈ పార్టీలన్నీ "ప్రజాభ్యుదయ వ్యతిరేక" పార్టీలే అయితే ప్రజలు ఓట్లు ఎలాగూ వెయ్యరు. మరి దేనికింక కాంగ్రెస్ పార్టీ తత్తరబాటు!! ఇందిర తడబాటు?

అవినీతి అన్ని రాష్ట్రాల్లోనూవుంది. రాష్ట్రాల్లోఅంటే రాష్ట్రప్రజల్లో అనికాదు అర్థం. రాష్ట్రాధినేతల్లో. కాని కొందరే దొరికిపోయారు, పోతున్నారు, వాళ్ళంతా ఎవరు? కాంగ్రెస్‌కు చెందినవాళ్ళు కారు. కాంగ్రెస్ పాలకులుకారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకులు! దొరికిపోక చస్తారా ప్రత్యర్థులైనప్పుడూ?! ప్రతిపక్షాలవాళ్ళైనప్పుడూ!

కరుణానిధి నేరాలు బుజువైపోయినట్టు ప్రకటించిన సర్కారియా కమిషన్ రిపోర్టు సరిగ్గా సమయానికి ప్రకటించింది ప్రభుత్వం పత్రికల్లో. కనుకనే జనతాపార్టీ చిన్నచూపు చూడవచ్చు "కలసి మెలసి" పోటీచేసే ఒప్పందంలో. కరుణానిధికూడా మూర్ఖంగానే ప్రవర్తించాడు "అనువుగానివేళ! "అనువుగానివేళ అధికులమనరాదు" అన్న సుభాషితం తెలియదు ఆపెద్దమనిషికి! కుదిరినా కుదరవచ్చు తర్వాత ఒప్పందాలు. అదివేరుసంగతి!

డి. ఎం. కె.కు జీవితాన్ని ప్రసాదించిన యం. జి. ఆర్. కరుణానిధితో వ్యక్తిగత స్పర్థలేర్పడగానే డి.ఎం.కె.ను నాశనం చేశాడు అన్నా డి.యం.కె. పెట్టి! కనుకనే ఆ బలాన్ని తాను ఉపయోగించుకోదల్చుకుంది యిప్పుడు కాంగ్రెస్! డి. యం. కె. కూ, ఎ. డి. యం. కె. కూ తేడాయేమిటో అజ్ఞానులం మనకేమి తెలుసు!

రాజగోపాలాచారి బ్రతుకుంటే జైలుకిపోయి వచ్చి వుండేవాడు యిప్పుడు! సుభాస్ చంద్రబోస్ బ్రతికున్నా అతడి బ్రతుకూ అంతే! జయప్రకాష్ పోయి రాలేదూ జైలుకి?! బ్రిటిష్‌ప్రభుత్వానికి "ఆచూకీ" కూడా తెలియకుండా ఆగస్టు విప్లవాన్ని నడిపించ గలిగాడే గాని— ఏది—ఎక్కడ ప్రదర్శించగలిగాడు ఇందిర విషయంలో? కుక్కిన పేనులా ఎక్కాడు వేన్! ఒదిలేస్తే వచ్చాడుబయటకు!!

సీజర్ని ప్రజలు ఆరాధించారు. అతగాడు దుర్మార్గుడు గనుక చచ్చాడని బ్రూటస్ చెబితే చప్పట్లు కొట్టారు! బ్రూటస్ ఎంత నీచుడో ఆంటోనీ చెబితే దానికీ చప్పట్లు కొట్టి బ్రూటస్‌ను సమాధి చేసారు. యిప్పటికీ అప్పటికీ ప్రజల్లో మార్పేమీలేదు! ఢిల్లీ రామలీలాగ్రౌండ్స్‌లోనే కావచ్చు మద్రాసుపానగల్‌పార్కు దగ్గరేకావచ్చు కాంగ్రెస్‌వాళ్ళ ఉపన్యాసాలకీ చప్పట్లు కొడుతున్నారు. ప్రతి పక్షాలకీ చప్పట్లు కొడుతున్నారు! కాఫీ హోటల్లో జనతా పార్టీ విజయం' కనిపిస్తుంటే క్షౌరశాలలో కాంగ్రెస్ పార్టీ విజయం వినిపిస్తోంది!!

ఈ ప్రజలకో బుద్ధిలేదు గనుకనే ఇందిరాగాంధీ ఎమర్జన్సీ డిక్లేర్ చేసింది. ఎమర్జన్సీ రిలాక్స్ చేసిన తర్వాత కూడా ప్రజలపోకడ ఏమిటో అర్థం కావడం లేదు ప్రజలకే! అదే పెద్ద తమాషా!

"నీతి జాతి' అనేవి రెండు పదాలు వున్నాయి సామెతల్లో. కాని ఎవరికున్నాయి అనిపిస్తోంది యీపార్టీల్నీ ప్రజల్నీ చూస్తుంటే! నీతిలేని వాళ్ళకి నీతినీ జాతిలేని వాళ్ళకి జాతినీ యివ్వగలిగిందా పంధొమ్మిది మాసాల "ఎమర్జన్సీ"!! తిరుగుతూనే వున్నారు ప్రజలూ ప్రజానాయకులూ ఆత్మవంచనలతో మరొకళ్ళని అర్జంటుగా వంచించాలన్న ఆలోచనలతో!!

మొరార్జీ దేశాయ్ ఏనాడో బేడ్‌నేమ్ తెచ్చుకున్నాడు. జగజ్జీవన్‌రామ్ పదవిలో వున్నాడు గనుక పదేళ్ళపాటు ఇన్‌కమ్ టాక్సు రిటర్న్స్ సబ్మిట్ చెయ్యడం మరచి పోయాడు! అప్పుడాయన్ను పార్లమెంటులో ఘనంగా సమర్థించింది గాంధీ "మరచిపోవడం మానవ ధర్మ" మన్నట్టు!! కమ్యూనిష్టుల్ని చూశాం, వాళ్ళ బుద్ధుల్నీ చూశాం. డి.ఎం.కె.ను చూశాం, దాని అవినీతినీ చూశాం! ఆంధ్రదేశాన్నిచూశాం, దాని ట్రంకుగోడునూ చూశాం! ఎన్ని చూసినా "ఇదేమిటన్న జ్ఞానం' అలవడ లేదు ప్రజకు! ఏదేమిటి ఎవరేమిటి అన్న ఆత్మజ్ఞానం, సంస్కారం ఓటువిలువా అలవడే వరకూ మరో పదేళ్లు "ఎమర్జన్సీ" అవసరం యీ జాతికి! పదమూడు వందల సంవత్సరాల 'బానిస' జాతికి సడన్‌గా స్వరాజ్యం స్వాతంత్రం ఓటింగుహక్కూవచ్చేశాయి. పాలకులై పోయారు. పరిపాలకులైపోయారు!!

ఎమర్జన్సీ "రిలాక్స్' అయింది. ఎన్నికలు వచ్చేశాయి. "పోలో" మని తిరిగేస్తున్నారు "ప్రజలు" వారి వారికి చెందిన పెద్దలకు ఓట్లు రాబట్టెయ్యడానికి!!

ఏదిఏమైనా జయప్రకాష్ చెప్పినట్టూ కృపలానీ చెప్పినట్టూ ప్రజాసామ్యం పకడ్బందీగా నిలబడాలంటే బలమైనప్రతిపక్షమూ అవసరమే. అది ఇందిర అన్నట్టు "హాచ్‌పోచ్" అయినా బాధలేదు—నియంతృత్వాన్ని అరికట్టగలిగేదిగా వున్నంత వరకూ. బలమైన ప్రతిపక్షం లేనినాడు "ప్రజాస్వామ్యా" నికే పరమబోరు! ప్రజలకేమి మిగులుతుందింక థ్రిల్!!

ఈ దేశాన్ని కాంగ్రెస్సే పరిపాలించాలి! అది దానిహక్కు! తప్పకుండా పరిపాలిస్తుంది కూడా. అది దానినైజం! పోతే బలమైన ప్రతిపక్షం కూడా వుండాలి —చేసే వాళ్ళని అడిగేనాధుడు ఒకడుండాలి గనుక! అది 'హాచ్ పోచ్' అయినా ఫరవాలేదు. ఉప్పొంగి పొంగే నదికి ఆనకట్టలా నిలబడుతుంది!!

"సగం పెట్టి మేనత్త" అన్నట్టుగా అటూ కాకుండా యిటూకాకుండా చప్పచప్పగా వుంది నీ ఎడిటోరియల్ అని పాఠకులు రాయొచ్చు రేపు—కాని యిప్పటికి యింతే రాయగలం—యింతకంటె రాయలేంగదా?

—ఎడిటర్

ఓమనిషి తిరిగిచూడు

ప్రభుత్వం వెట్టి చాకిరీని నిషేధించడంతో దాసరికి ఓమంచి సబ్జక్టు దొరికింది. సహజమైన గ్రామీణ వాతావరణం, గ్రామాల్లో సర్వసహజంగా కనుపించే పాత్రలూ, సహజాతి సహజ మనిపించిన పాత్రలు పలికే పలుకులూ కడుచక్కగా కనిపిస్తాయి వినిపిస్తాయి 'ఓ మనిషి తిరిగి చూడు' చిత్రంలో. ఒక ధనమదాంధుడూ, అతడి కుటుంబానికి చెందిన కొందరు సభ్యులూ, ఆకొంపలో వెట్టి చాకిరీకి తరతరాలుగా జీవితాల్ని వెచ్చించుకున్న ఒక కుటుంబమూ, తాపీపనిచేస్తూనే లక్షలు గడించుకుని లోకవంచకుడుగా బ్రతికే ఒక మోసగాడూ యీకథలోని ప్రధానపాత్రలు. పల్లెటూరి ధనమదాంధుడుగా కనీస మానవత్వంలేని దుర్మదాంధుడుగా గోకిన రామారావు ఎంత గొప్పగారాణించారో వెట్టి చాకిరీ చేసే కుటుంబ సభ్యులుగా....నిర్మల మోహన్‌బాబు మురళీమోహన్ ఈశ్వర్రావు అంతగొప్పగా జీవించారు పాత్రల్లో.ఇలాటి శిథిలమైన బ్రతుకులు యీదేశంలో ఎన్ని వున్నాయో అన్నబాధా సానుభూతీ బాగా రగులుతుంది ప్రేక్షకులకు చిత్రం చూస్తున్నంతసేపూ. అన్నిటా సహజత్వం వుట్టిపడడమే అందుకుకారణం. విశ్రాంతి వరకూ కథను ఎంతచక్కగా సహజంగా పట్టుకు పోగలిగారో విశ్రాంతి తర్వాత అంతగానూ పక్కదార్లు తొక్కించారు దాసరి. ప్రభుత్వాల మెప్పుకోలు కోసమో ఎవార్డుల కోసమో నడుస్తుందిగాని విశ్రాంతి తర్వాతకథ మనకోసం నడవదు! ప్రోపగాండా పిక్చర్లకూ ఫామిలీప్లానింగ్ ఉపన్యాసాలకూ జనం అలవాటు పడలేదన్నది నిర్మాతలు తెలుసుకుంటే అందుకోసం చేతులు కాల్చుకోరు! అందునా యీ ఎన్నికల సమయంలో యిలాటి ప్రభుత్వ ప్రోపగాండా చిత్రాలు అనేకానేక ప్రేక్షకుల "ప్రిజుడిస్"కు కారణంకాకపోవు. యువ

(తరువాయి 14వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

ఎ. ఎస్. ఆర్. ప్రసాద్, నందిగామ

శర్మాజీ! ఎంతోమంది స్టిల్స్ క్రింద మీ రైటప్స్‌నూ జవాబుల్నీ యిమిటేట్ చెయ్యడానికి ప్రయత్నించారు. ప్రయత్నిస్తున్నారు. ఎందుకీ వృధాశ్రమ? వాతలు పెట్టుకున్నంత మాత్రంచేత నక్క పులి అవుతుందా?

కాదు. అది నిజమే! కాని నక్కలనేవీ కుక్కలనేవీ వున్నంతవరకేగదా పులికి విలువ? అన్నీ పులులే అయితే పులి అన్న పదానికే అర్ధంవుండదు! కాగా నక్కలెన్నివుంటే పులికంత పేరు! చిన్నగీత లేనప్పుడు పెద్దదని ఏగీతను అనగలం గనుక!!



రేవు దూరానవున్నా కావలసినవాడు కంగారుగా తటస్థపడ్డప్పుడు నీళ్ళకి మళ్ళీ అంతదూరం పరుగెత్తనక్కర్లేదన్నట్టుగా కడవతో నింపుకొచ్చింది జయసుధ. ముందు జాగ్రత్తలు మరీ ఎక్కువైపోతున్నాయి యీకాలపు ఆడపిల్లల్లో! ఒకచిత్రంలో 'జీవం' లేనట్టు కనుపించే సౌష్టవాలు మరో చిత్రంలో యింతింత ఏపుగా ఎలా పెరుగుతాయన్నదానికి జవాబు మనకు డి. వి. ఎస్. వారి 'జీవిత నౌక'లో చెబుతుంది అందాల అభినేత్రి జయసుద!

ఆర్. శ్రీరామచంద్రమూర్తి, వినుకొండ

కృష్ణరాయబారంలో శ్రీకృష్ణుడు శాంతి వచనాలతో ప్రియోక్తులు చెప్పడానికిబదులు ఉగ్రుడై మాట్లాడడం ధర్మమా? "కురుక్షేత్రం"లో కృష్ణుణ్ణి సమర్ధించగలరా మీరు?

కురుక్షేత్రంలో కృష్ణుడే కృష్ణుడు. "సీమొర ఒక్కండును ఆలకింపడు" అనీ "యీకర్ణులు పదివేవురైన అని నొత్తురు చత్తురు" అనీ చెప్పేమాటలు శాంతివచనాలా? "డొక్కచిరిగిపోతుంది జాగ్రత్త" అన్నమాటల్ని శాంతంగా ఎలా చెబుతారో చెప్పండి చూద్దాం! అవి ప్రియోక్తులా — అయ్యో ఖర్మ! కృష్ణుడు వెళ్ళింది నిజానికి రాయబారానికి కాదు. "శతృరాజుల బలాబలముల్" తెలుసుకుందుకూ — అక్కడికక్కడే వాళ్ళలోవాళ్ళకి లిటిగేషన్స్ తెచ్చేందుకూ! మరొకమాట — పద్యంలోవున్న ఉద్రిక్తతను సినిమావాళ్ళు చంపిచాపలో పెడుతున్నంతకాలమూ పీసపాటికీ బందాకీ పేరుపెరుగుతూనే వుంటుంది!

మానాభిమానాలు ఒదిలేసిన స్త్రీని ఏమనాలి?

అభిమానవతి అనాలి. అంత దర్పం ధైర్యం లేకపోతే యీసోకాల్డ్ సొసైటీ మీద ఒకటి పీకిపారెయ్యగలదా!!

కురుక్షేత్రంలో జ్యోతిలక్ష్మి డాన్సు బాగుందా? కర్ణలో జయమాలిని డాన్సు బాగుందా?

జ్యోతిలక్ష్మి డాన్సే బాగుంది. ఆడదన్నాక ఆమాత్రం వున్నప్పుడే అందం మొదళ్ళు. ములక్కాడల్లో సుఖం పొందగలమేగాని అంగాంగాల కలయికకు చెందిన పారవశ్యమూ అనుభూతికిచెందిన ఆనందం ఏం మిగుల్తుంది!!

సిగ్గే ఆడదానికి అందం అంటారు. కాని సిగ్గులేని ఆడదికూడా అందంగానేవుంటుందిగా! కాదంటారా?

సిగ్గులేని ఆడది వుండదు, కొందరి దగ్గర ప్రదర్శించకపోవచ్చు. అది పురుషుడి దురదృష్టానికి ఆనవాలేతప్ప ఆడదాని అధమస్థితికి కాదు. చెత్త చెత్తగా చెడిపోయినదానికికూడా సిగ్గు ముంచుకొస్తుంది ఒక్కొక్క మగతనం గల అదృష్టవంతుడిముందు!!

కురుక్షేత్రంలో మీకు నచ్చిన సన్నివేశం ఏమిటి?

ద్రౌపదీ వస్త్రాపహరణం. అప్పుడప్పుడు చాటు చాటుగా కొంటె కొంటెగా చూసేవాణ్ణి జమున ఎత్తుల్ని.



ఉద్రేకంలో వున్నప్పుడూ ఉత్సాహం పురకలు వేస్తున్నప్పుడూ యౌవనం తరిమితరిమి పరుగెత్తించినప్పుడూ సృష్టిఅంతా అందంగానూ స్వర్గంగానే కనిపిస్తుంది ఆడపిల్లలకు. ఆతర్వాత అందాలు అదృశ్యమై సమస్యలు పెద్దపెద్ద పర్వతాల్లా మీదపడ్డప్పుడు ఉరువు బరువుల విగ్రహాలు విషాదచ్ఛాయల్లో మునిగిపోతాయి. జయసుధ మీద ఏ సమస్య విరుచుకుపడిందో ఏం పోగొట్టుకుందో శ్రీ ఎం. ఎస్. రెడ్డిగారి సుధారస కథ స్రవంతి ముత్యాలపల్లకిలో చూస్తారు ప్రేక్షకులు.

వస్త్రాపహరణం ధర్మమా అని శుభ్రంగా పారేసింది మనముందు!!

కొన్ని వారపత్రికలు తారల జీవితగాధల్ని బాహాటంగా పేర్లతోసహా వ్రాసేస్తుంటే మీరు ఇన్‌డైరెక్టుగా రాస్తూ కూర్చుంటారెందుకింకా! ఎందుకు మీకీభయం?

భయంకాదు, వాళ్ళమీద గౌరవం. పట్టుకుని అబద్ధాల కధలతో "ధైర్యం" పేరుతో వీధిని పడతాననే తారల్ని మన్నించలేను నేను. "నేను ప్రముఖ స్థితిలోకి రావడానికి ముందు యిన్ని వెధవపనులు చేశాను, ఇంత మంది అనుభవించారు, ఇప్పుడింత మంది అనుభవిస్తున్నారు" అని ఏతార చెప్పింది? ఏ వార పత్రిక రాసింది? అసలు "వార" అంటే అర్ధం సరిగా తెలుసా మీకు?!

కె. ఎస్. రావు — రాజోలు

నాదృష్టిలో జమున అందగత్తె. కాని నా మిత్రుడి దృష్టిలో ప్రభ జమునకంటె అందగత్తె: మీ అభిప్రాయం?

నాకో అమ్మాయి తెలుసు. కాస్త — కొంచెం — పళ్ళెత్తు. ఆ పళ్ళుకూడా అంతబాగుండవు. రంగంటారా — శుద్ధనలుపు. ఇరవై ఏళ్ళుంటాయి. ఏవరేజ్ హైట్. నిజంచెబుతున్నాను — మతిచెడిపోయిందిఆమెను చూస్తూంటే. పొంగిపొరలి ప్రవహించే యౌవనానికి చెందిన ముందుపరువాల బిగువులూ, టపేటా సిల్కుబ్లౌజు "నావల్లకాదు నేనింత భారాన్ని మొయ్యలేను"అంటున్నట్టనిపించే పైపైకి పొంగేపొంగులూ, వెనకనుంచి చూస్తే ఆమె నడుస్తుంటే ప్రవాహల్లో మెదలే మొదళ్ళూ, వెనక ఎత్తులూ ఎన్నోవున్నాయి ఆకర్షణకు కారణాలు. నిజానికివేకావు — తెల్లటి ఆ పెద్ద పెద్ద కళ్ళలో ఏదో అయస్కాంత శక్తివుంది. ఆ నవ్వులో ఒకరకం ప్రేమా, ఆ చెక్కిళ్ళలో ఒక రకం తాపం, ఆ చూపుల్లో ఓతియ్యని పిలుపూ ఎన్నో కనిపిస్తాయి. కోటి మంది జమునలూ శతకోటి సూర్యప్రభలూ ఆనరు ఆ పసందైన పిల్ల ముందు. కళ్ళల్లో కళ్ళుపెట్టిచూశాను. సిగ్గో, భయమో తెలియలేదుగాని గోడ చాటుకు కొంచెం తప్పుకుని చూపు నిలబెట్టింది! నాపెదవి నేను కొరుక్కున్నాను కొంచెం. చిన్న నవ్వునవ్వింది సుతారంగా! కాగాబళ్ళా రంగూ కాదు

ఎడిటర్స్ మెయిల్

అందానికి నిరూపణలు. కల్చరున్న ముఖమూ కండూతిగల చూపూ అవసరం! తను పుస్తకం చదువుకుంటుండగా మన పని మనం పూర్తిచేసేసుకున్నామన్నది కూడా గుర్తించలేని వాళ్ళెందరో వుంటారు నిజానికి!


మీకు చాలామంది అమ్మాయిలు ఉత్తరాలూ ప్రేమలేఖలూ రాస్తూవుంటారు అని అంటూ వుంటాడు నామిత్రుడొకడు? ఎంత అదృష్టవంతులు?

రాస్తూవుంటారు, నిజమే! కాని నాదో దురదృష్టజాతకం, దొరికిందాన్ని అనుభవించి పారెయ్యక. ఆతర్వాత దాని ఖర్మకు దాన్నిఒదిలెయ్యక. నిజం చెప్పేస్తూ రాసేస్తూ వుంటాను! ఆ మధ్య ఓభీమవరం సిసింద్రీ తెగరాసింది ఉత్తరాలు. ఆరాతలో నాజూకుదనాన్నీ ఆ మనసులోని అమృతాన్నీ నాపై ఆమెకుగల నమ్మకాన్నీ మరచిపోలేను. "మీరు వచ్చెయ్యమంటే వచ్చేస్తాను. మీరే నాసర్వస్వం"అంది చివరికి. నేనో ఉత్తరం రాశాను నా ప్రేమనుకూడా వ్యక్తంచేస్తూనే. "నీకేదైనా సమస్య వుంటే దాన్ని నేను పరిష్కరిస్తాను. అండగా వుంటాను. కాని నువ్వు నాకు సమస్య కాకూడదు"అని ఓసెంటెన్స్ చేర్చాను, అంతే! మళ్ళీ జవాబులేదు!! ఎవడైనా రాస్తాడా ఆవెధవ డైలాగు!!

రమాప్రభ కొన్నిచిత్రాల్లో సరిగ్గా పధ్నాలుగేళ్ళ పిల్లలా కనుపిస్తుంది. చక్రధారిలాటి కొన్ని సినిమాల్లో నలభైయేళ్ళ వయస్సు మళ్ళినదానిలా కనిపిస్తుంది లావులావుగా! ఇది ఎలా సాధ్యం?

లావుకావాలన్నప్పుడు పెట్రోల్ బంకుకు పోయి గాలి కొట్టించుకోవాలి. సన్నబడాలన్నప్పుడు శరత్‌బాబు గాలితీస్తేస్తూ వుండాలి! నాకూ అర్థంకావడంలేదు ఆ పిల్ల చేస్తున్నదేమిటో! మీరడిగింది నిజమే!!!

అంతకుముందు తనకున్న అభిప్రాయాన్ని మార్చుకుని చివరికి మిమ్మల్ని చూశాక మీకు రమాప్రభ 'మంచి'వాడన్న యోగ్యతాపత్రం యిచ్చింది! బాగుంది! కాని పర్యవసానం?



అందరి సైజులూ ఒకలాగే వుంటాయి సహజంగా. కాని వున్నవాటిని మరింత పైపైకి పొంగించుకుంటారు సెక్స్ సీక్రెట్స్ తెలిసిన కొందరాడపిల్లలు. ఎంత లుబ్ధాగ్రేసరుడైనా పొరబాటున యీ పొంగులమధ్య పడ్డాడో యిక అంతే ఆ కొంప! అందుకే సహజంగా సంసార స్త్రీలు ఫాషన్స్‌లో మునిగితేలేపడుచు పిల్లల్ని కొంపకి చేరనివ్వరు. చేరినా పట్టుమని పదినిమిషాలు కూర్చోనివ్వరు! ఉషాచౌదరి ఎత్తుపల్లాలు హడల కొట్టేసి వుంటాయి ప్రభనీ సునందినినీ!ఇంట్లోంచి గెంటేసినంత మాత్రాన కొట్టుదగ్గర కలుసుకోలేదా మగవాణ్ణి ఆడవాళ్ళ పిచ్చిగాని! 'అత్తవారిల్లు'లో ఒక రసవద్ఘట్టం!!

ఏముంది? ఆనెక్స్టడే విజయనిర్మల అడిగేసిందట "పోయిపోయి శర్మనా మంచివాడన్నావు?" అని! సస్పెన్సులో పడిపోయిందిప్పుడు రమాప్రభ. 'పాలకి నానాకరువుగానూ వుంది' అంటూనే సమర్థించుకుని ఓకాఫీ యిచ్చి ఎలాగో సాగనంపేసింది మొన్న !విజయనిర్మల కృష్ణతోబాటు కమ్మగా భోజనం వడ్డిస్తుంది అప్పుడప్పుడు విశాలమైన ఆత్మీయతను ప్రదర్శిస్తూ. ఏంచెప్పను— రమాప్రభ కాఫీ యివ్వడానికే గొణుక్కునే పరిస్థితి తెచ్చిపెట్టింది!!

కురుక్షేత్రంలో జ్యోతిలక్ష్మిని చూశారా? మొదళ్ళకీ మోకాళ్ళకీ మధ్య వుండవలసిన 'డిస్టెన్స్' లేదు బలంగావున్న లావులూ కొల్లలూ తప్పితే! అవే ఆకర్షణ అంటాదేమిటి నా స్నేహితుడు? మీరు కూడా ఆ బాపతేనా?

అక్కడుండే ఆ లావులే ఆమె వైభవానికి కారణాలు. డిస్టెన్స్ కాదు. 'డిస్టెన్స్' వున్న కాంచనలూ కనకదుర్గలూ ఏంసాధించుకోగలిగారు గనుక మన పరిశ్రమలో! మొదళ్ళకిచ్చిన 'వేల్యూ' చివళ్ళ కివ్వడు సహజంగా రసజ్ఞుడు! నన్నడుగుతున్నారు గాని మొదళ్ళనీ లావుల్నీ కాకుండా ములక్కాడల్ని కోరుకుంటారా మీరు మాత్రం— ఎక్కడో కక్కుర్తికోసం తప్పితే!

నాకో అమ్మాయి తెలుసు. పెద్దింటిపిల్ల. చెడిపోకుండా సినిమాల్లో పైకి రావాలని సంకల్పం. మీరు హామీ యిస్తానంటే వస్తానంటోంది. మీరేమంటారు?

ఇక్కడెవరిదీ ఏదీ చెడిపోలేదు. పైగా బాగుపడి మరింత మరింత పెరిగాయి తప్పితే! చెడిపోవడం గురించిన భయం 'బుక్' అయిన మొదటిరోజే వుంటుంది. ఆతర్వాత ఆమె చెడగొట్టకుండావుంటే చాలు చెడిపోకూడదనుకున్న మగాళ్ళను! మనస్సులో లేని కల్లబొల్లి నీతిపాఠాలు వల్లించక వెంటనే భీమవరం వచ్చి సర్కార్ 'కేచ్' చెయ్యమనండి!

కొన్నాళ్ళ క్రిందట నేను మద్రాసులో ఓ మిత్రుడికోసం ఓ పెద్ద హోటల్ రూముకి వెళ్ళాను. ఆశ్చర్యపోయాను. అక్కడ పద్దెనిమిది యిరవైఏళ్ళ పడుచుపిల్లలు రూమ్ సర్వెంట్స్! ఆ హోటల్స్‌లో పెద్ద పెద్దవాళ్ళు దిగుతారుగదా! యీపడుచుపిల్లల్ని చెడగొట్టడం కష్టం కాదు గదా! ఏమిటీ విచిత్రం?

వాళ్ళు బి. ఎ. లు కూడా పాసైవుంటారు. జీతాలు అటూ యిటూగా 'వెయ్యి' వుంటుంది. నెలకి పదివేలు సంపాదించుకుంటే తప్ప వాళ్ళ మనుగడ సవ్యంగా సాగదు! పెద్ద పెద్ద వాళ్ళు పెద్ద పెద్ద హోటల్స్‌లోనే దిగుతారు. తక్కిన 'కంఫర్ట్సు' ఏ హోటల్స్‌లో అయినా ఒకటే! మద్రాసులో ఓపెద్ద ప్రైవేటు హాస్పిటల్ వుంది. నిజానికి గొప్ప హాస్పిటల్. నర్సులందరూ ముసలమ్మలు. లేకపోతే కొజ్జాలు! ఏమిటీ దుస్థితి అని అడిగాను ఓరోజున ఓపెద్ద డాక్టర్ని. నేనెవరో ఆయన తెలుసుకుని గౌరవించాక ఆయన చెప్పాడు—"అందగత్తెల్ని పెడితే అర్నెల్లు వుండడం లేదు. జబ్బు నయం కాగానే పేషంటుతో చెక్కేస్తున్నారు"అని! హోటల్స్ పరిస్థితి—అది కాదు గదా—చెక్కెయ్యనక్కర్లేదు — వుండిపోయిన వాడు చచ్చినట్టు వాడే వస్తూ వుంటాడు నెలకు రెండుసార్లు యిరవైయేసి వేలు సూట్ కేటులో సర్దుకుని!

జల్లిపల్లి కృష్ణారావు — గుంటూరు

సిరిసిరిమువ్వ చూశారా? కవిత ముందు తేలిపోయింది జయప్రద ముందు వెనకలు రెంటింటిలో కూడా! ఏమంటారు?

ఏం తేలిపోయినా భరతనాట్యం డ్రెస్సులో జయప్రదలో కనిపించిన ఓ మాదిరి మొదళ్ళు కూడా లేవన్నది నా వూహ. వున్నాయన్నది షూటింగ్‌కు చెందిన సెక్స్ డాన్స్‌లో చూడలేదా అని మీరు అడగచ్చు నన్ను! చూశాను —కాని అంత సుందరంగా పొడుగ్గా లేవు! కవితకూ జయప్రదకూ పోలిక లేదు—ఒక్క హుషారులో తప్ప! కవితలో కనిపించిన హుషారు మీకు లేనిసరుకును చవి చూపించింది!అంతే!!

వై. శ్రీనివాసరావు—హైద్రాబాద్

జయప్రద జయసుధ జయమాలినిలలో నాకు మాలిని అంటే యిష్టం. మీకు?

అవసరాన్ని గుర్తించి తను కూడా అంతో యింతో చెమ్మగిల్లి సమయానికి చక్కావచ్చే ఓమాత్రం ఒడ్డూ పొడుగూ ఎత్తూ పల్లం అవీయివీ వున్న ఏ "పని"పిల్ల అయినా యిష్టమే నాకు! ప్రదలూసుధలూమనకెందుకు— అంత వెర్రెత్తి బ్రతకడందేనికి! చూడగలిగితే

(తరువాయి 11 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

శోభన్‌బాబుకు బుద్ధుడంటే యిష్టమట! కామెంట్ ప్లీజ్!?

బుద్ధుడిలో కృష్ణుణ్ణి చూడలేక పోయిం టారు ప్రేక్షకులు! కనుకనే నాకెంత నచ్చినా జనం ఛీ అన్నారు. ఆర్టిస్టు అప్పుడప్పుడు అనవసరంగా యిచ్చే స్టేట్‌మెంట్స్ అటు తిరిగి యిటుతిరిగి వెనక్కొచ్చి వాళ్ళనే కొడుతున్నాయి నెత్తిమీద!

ఆడదాని ఆసక్తికీ మగవాడి విరక్తికీ ప్రారంభం ఏది?

మనకి తనుతప్ప మరో ప్రపంచం లేదనీ తనుమనకిదొరికితే తను వులో అణు మాత్రం కూడా ఖాళీ లేకుండా ఆక్రమించేసుకుని అక్కడే మన కొంప కట్టేసు కుంటామనీ నమ్మకం కలిగినప్పుడు, తర్వాత కావలసిన కధకు చెందిన ఆసక్తి ప్రారంభమౌతుంది ఆడదానిలో! మగ వాడెంత 'కుతి' లో మునిగిపోయినా మరింత కావాలన్న కాంక్షతో బొత్తిగా సిగ్గొదిలేసిన ఆడదాన్ని భరించలేడు. ఆతర్వాత తనే కప్పడంమొదలెడతాడు కొన్త బట్ట! ఇక్కణ్ణుంచి పుట్టుకొచ్చేదే విరక్తి!!

తొలి అనుభవాన్ని ఒకచోటా తొలిరాత్రి ఒకచోటా గడిపిన ఆడదానికి అక్కడ సంతృప్తి ఎక్కువా యిక్కడ సంతృప్తి ఎక్కువా?

ముసలితనం వచ్చేంతవరకూ మొగు డితోనే కాపురం చేసినా తొలిఅనుభ వం అన్న "మధురమధు" స్మా జ్ఞాన్ని కట్టెల్లో కాల్చేంతవరకూ మరచిపోదు ఆడది. తొలిరాత్రి కొత్త వెరైటీలోకి లాక్కుంటుంది తొలి అనుభవపుశృంగారకాండను! ఎక్కడో, జరిగిపోయిన మరో మధురఘట్టాన్ని బుర్ర అనే టెలివిజన్‌లోకి తెచ్చుకో వడం కంటె తాదాత్మ్యానికి మరో దగ్గర దారిలేదు! రెండూ కలిపేసు కుని రెండోచోట ఎక్కువ సంతృప్తి పొందడం ఆడదాని నైజం. కనుకనే మొదటి ఘట్టాన్ని మరచిపోలేక పోయినా మరోసారి అందుకు పరుగు పెట్టదు వీధిన పడి. అందుకే ఆడదాన్ని 'ఓర్పు'కు మారుపేరు అంటాం!

మనిషన్నాక కొన్త మొండితనం కావాలి, అది స్వతహాగా నీకున్నదే, కష్టపడి నేర్చు కోవలసిందేమీలేదు అన్నాడు వాణిశ్రీతో నటసామ్రాట్. మీవ్యాఖ్య!

వాణిశ్రీకున్నది మొండితనం కాదు. మంచితనం. కాకపోతే కొన్త అహం. మొండితనం అన్నది అక్కినేనికి వుంది. తనకున్న దానికి రెట్టింపు కృష్ణకు నేర్పాడు— రామారావుతో మళ్ళీ చేతులుకలిపి! అసలు, నిజం చెప్పాలంటే యిదంతా ఆమొదటిమనిషి కాగడాశర్మ దగ్గర నేర్చుకున్నదే!!

కుంతిని సూర్యుడు భుజాలు పట్టుకుని మీదకు లాక్కుని ఆగలేక ఆకస్మా చేసేసి కర్ణుణ్ణి ప్రసాదించాడా? లేక ఏదైనా వరంతో యిచ్చాడా? మన సినిమాలు చూస్తే సూర్యుడు అంతపనీ చేసేశాడనే తేలు తోంది! ఏమంటారు?

కేవలం సంతానం కోసం రెండేళ్ళు నన్ను క్రిందా మీదా పారేసి నలిపే సింది ఓ సుందరాంగి (యీ సంగతి నేను రెండేళ్ళ తర్వాతగాని గుర్తించ లేకపోయాననుకోండి!) మనవల్ల కాలే దక్కడ. కాగా కేవలం ఆదేదో అది కాస్తా జరిగిపోతే పుట్టుకొచ్చేస్తారన్న గ్యారంటీ ఎక్కడేడిచింది గనుక! భగవానుడు గనుక, సూర్యుడు గ్యారంటీ లేని యీసత్యాన్ని గుర్తించి వర మనుగ్రహించాడనే అనుకుందాం!

కర్ణుడు "సూతకులాంగన" యందు నందన వ్రాతమును పొందిన వాడుగదా! మరి ఏకలవ్యుడి చెల్లెలు అంటారేమిటి రామారావుగారు కర్ణలో? ఏకలవ్యుడుఎరుకల వాడుకదా?

తల్లీ ఇల్లా అన్నీ ఒదిలేసిన వాడికీ తనెవరో తనకేతెలియని వాడికీ మీరు చెప్పిన కులాలతో పని వుండదు, గుణంతో తప్ప! ఎరుకలదైతే నేమి అందాలు కులుకుతూ బరువులు రూడిస్తూ ఎదురుగా వచ్చేసినప్పుడు!

ఎస్. వరలక్ష్మి జమీందారిణిగా కనుపిం చింది తప్ప కుంతిగా కనపడలేదు. ఏమం టారు?

ఆమె ఎ. ఎల్. శ్రీనివాసన్ "క్వార్టరాంగి". ఎ.ఎల్.ఎస్. ఇప్పుడుయిబ్బం దుల్లో పడిపోయిన కరుణానిధికి మొన్నటిదాకా ఓ. 'బ్రెయిన్ బిహైండ్!' కుంతిగా కనిపిద్దామనుకుని రేపేమిటన్న దిగులుతో, మరచి మందమతి జమీం దారిణి అయి కూర్చుంది. తప్పా!

బెట్టులేని భామకు రాణింపు వుండదు. కాదంటారా?

బెట్టు మంచిదే. అది మరీ ఎబ్బెట్టు అయినప్పుడే నాబోటిగాడు దారిమార్చి మరో పక్కింటికి పోతాడు సరసరి! చేతిలో చిక్కేంత వరకూ చూపించ గలిగిందే బెట్టు. ఆతర్వాత "పట్టు" కు పడుకోవడమే ధర్మం!!

శ్రీ నర్సన్—జగిత్యాల

నలభై ఏళ్ళొచ్చినా "ఇప్పుడప్పుడే వివాహం గురించి ఆలోచించే ప్రశ్నలేదు" అంటు న్నారు కొందరు తారలు: మరి ఎప్పుడట వివాహం అవసరం?

అయినవాళ్ళమీద విరక్తికలిగి వాళ్ళు



కోరికలూ ప్రేమలూ వుండగానే సరిపోదు, ఆవికీరే అవకాశాలు కూడా లభించినప్పుడే వాటికి సార్థకత. ఎవరొస్తారో ఎవరు చూస్తారో అన్నభయం లేని సమయం దొరికి నప్పుడు ఆడది యింత నిస్సంకోచంగా నిర్భయంగా యిష్టంగా లొంగిపోతుంది. ఒళ్ళంతా వక్షోజమే అన్నంత సువిశాలంగా సుందరంగా వుండే జయలలిత వంటి "జ్యూసీ" గరల్ దొరికిన వాడి బ్రతుకే బ్రతుకు నిజానికి! యం. జి. ఆర్ తనకు లభించిన అదృష్టాన్ని మనకి చూపించబోతున్నాడు యిలా "అన్నదమ్ముల శపథం"లో!

తనను మోసంచేస్తారనుకున్నప్పుడూ వాళ్ళని ఎదిరించి తనను రక్షించగలవా డొకడు కావాలనుకున్నప్పుడూ! ఆలో చనలూ అవసరాలూ తీరడానికి పెళ్ళి చేసుకోవాలా! వయస్సుకీ దానికిచెందిన కోరికలకీ అదో ప్రతిబంధకంకూడా!

మందలపు రోశయ్య—బండ్లవారిపాలెం

సినిమా తారలమీద చాలామందికి సదభి ప్రాయం వుండదు. ఎందువల్ల?

అందకపోతే ద్రాక్షపళ్ళు పుల్లన నక్క లకి! అందుబాటైతే సదభిప్రాయమే కాదు సర్వస్వం సమర్పిస్తాడు మనిషి! కొందరి అందాలు మరికొంద రెవరో అనుభవించేస్తున్నా రనుకున్నప్పుడూ, తమకీజన్మలో అందుబాటు కాదను కున్నప్పుడూ రగిలే "వేడి"లోంచి పుట్టే ఒకవిధమైన యీర్ష్య అది!

సినిమాతారలందరూ నైతికంగా దిగజారిన వారేనా?

మీరు దిగజారరా దొరికితే!

రామానాయుడిగారికి నూతన తారలు కావా లట! మద్రాసులో లేరా?

దాసరికి దొరుకుతుండగాలేనిది కావా లంటే రామానాయుడిగారికి ఎందుకు దొరకరు? ఓ మనిషి తిరిగిచూడులో ఎందరో నూతన తారలు బ్రహ్మాం డంగా భాసించారు. అంతకంటె గొప్పవాళ్ళకోసం గాలించడమన్నది పెరటికూర వంటకి పనికిరాదన్న సామెత తంతే! పాత్రలకు సహజత్వం ముఖ్యంగాని గ్లామర్ ముఖ్యంకాదను కున్ననాడు ఆయనకు మద్రాసులోనే వున్నారు నికృష్ట స్థితిలో బ్రతుకుతున్న వాళ్ళెందరో!

కె. వి. రావు - తెనాలి

యాభై లక్షలు ఖర్చుపెట్టి కురుక్షేత్రం తీసి కృష్ణ సాధించుకున్న దేమిటి?

తాను లేకపోతే జిల్లాలు అమ్ముడుపో వన్న శోభన్‌బాబు రిమార్కు!

యర్రమిల్లి నరసింహం—విశాఖ

రంభ ఊర్వశి మేనకలు బొడ్డుక్రిందకు కట్టారేమిటి చీరలు? బొడ్డు కనబడకపోతే రంభలూ ఊర్వశిలూ కారా?

మొన్నటిదాకా ఆడపిల్లకుండే పెదవి స్థానాన్ని యిప్పుడు బొడ్డు సాధించు కుంది. చాలా బొడ్లు కరిగి నలిగి పెద్ద పెద్ద తుఫాను వాతపడ్డ రొచ్చు రోడ్లలా తయారైపోయాయి! ఆ మూడు బొడ్లే పెద్దగా దక్కా మొక్కీలు తిన లేదని నిరూపించడానికి ఆముగ్గుర్నీ వేసుకుని అలా చూపించారు బాపినీడు!

శర్మగారూ! మీ నిజజీవితానికీ కాగడాలో మీరు రాసేరాతలకీ మధ్య పెద్ద అగాధ ముందనీ, మీరు రాస్తున్నట్టుగా బ్రతకరనీ నా నమ్మకం. ఏమంటారు?

నేను మీకేది చెబుతున్నానో అలాగే బ్రతుకుతున్నాను. నీతిని ఒప్పుకుం టున్నాను గాని సోకాల్డ్ సమాజం చెప్పే శుష్క వేదాంతాల్ని నీతులుగా

(తరువాయి 10 వ పేజీలో)

శోభన్‌బాబు స్టేట్‌మెంట్! కాగడా మంజుల కామెంట్!



సూచించిన మార్పును వివరించారు. ఆతర్వాత ఏం జరిగిందో ఎలా జరిగుంటుందో పాఠకుల నవ్వులకు ఒదిలేస్తున్నాం!

ఆనాడు ఆ నిర్మాతకు దుర్యోధనుడికీ సుయోధనుడికీ తేడా తెలియదు. తెలియలేదు. యీనాడు శోభన్‌బాబుకి భారతగాధ అయిన కురుక్షేత్రంలో తను నటించడానికి ఒప్పుకున్న తర్వాత కర్ణలో ఆయన కృష్ణుడుగా నటిస్తున్నారన్నదికూడా తెలియక శోభన్‌బాబు "కురుక్షేత్రం"లో కృష్ణుడుగా నటించడానికి ఒప్పుకున్నారు! ఎంత మోసం జరిగింది!! ఎంతటి దుర్మార్గులు నిర్మాతలూ, కృష్ణాకూడా!!

శ్రీరామారావు "కర్ణ"ను గురించి దాదాపు పదేళ్ళుగా కలలు కంటున్నారు సినిమాగా తియ్యాలని. స్క్రిప్టు ఏనాడో

హైదరాబాదులో ప్లేబాక్ గాయని సుశీలకు సన్మానం జరిగింది. శ్రీరామారావుగారు కాగడాశర్మ వెడుతున్న విమానంలోనే వెళ్ళారు హైద్రాబాదుకు 'కర్ణ' స్క్రిప్టు చేత్తోపట్టుకుని. విమానంలో తటస్థపడ్డ ప్రముఖులకి వెల్లడించారుతను "కర్ణ" తీస్తున్నట్టు. ఆవార్త అన్ని పత్రికల్లోనూ వచ్చింది ఆ వారంలోనే. అందరూ చదివారు. శోభన్‌బాబు చదివి

రామారావుగారు కర్ణ తీస్తున్నారనీ కృష్ణపాత్ర ధరిస్తున్నారనీ తెలుసుంటే ఒప్పుకునేవాణ్ణా కురుక్షేత్రంలో? —శోభన్‌బాబు!



తొలిసారిగా వెనక సుఖాన్ని చవిచూసిన కన్నెపిల్ల ఆ తర్వాత ప్రతిసారీ కూడా వెనకలే అందిస్తుంది ముందుగా. సిగ్గు ముంచుకొచ్చినట్టు ఛటుక్కున పారిపోయి మంచంమీద బోర్లా పడిపోయే వాళ్ళెందరో వున్నారు ఆడవాళ్ళలో. వెనకనుంచి ముందుకు తిప్పుకున్నదే మజా అన్న సందేశం సవివరంగా యివ్వనున్నారు రామవిజేతావారు 'లంబాడోళ్ళ రాందాసు' లో!!

అందానికి ప్రత్యేకించిన నిర్వచనంలేదు. యౌవనంలో వున్న ఏ ఆడపిల్లయినా ఏదోరకం ఆకర్షణలు పొంగిస్తూనే వుంటుంది. నిఖార్సయిన ఎత్తులూ విశాలమైనచెక్కిళ్ళూ పొడవైనపెదవులూ జయలక్ష్మి పడుచుతనానికి ప్రతీకలుగా నిలబడ్డాయి. కళ్ళు కానిమ్మన్నట్టుగా ఉద్రిక్తతను సూచిస్తున్నాయి. ఒంటిమీద ఎంత బొచ్చుంటే అంత మగతనం ఫీలవుతుంది యీ కాలపు ఆడది అన్న సత్యాన్నేదో నిరూపించబోతున్నారు రామవిజేతావారు "లంబాడోళ్ళ రాందాసు"లో!!

రాత్రంతా ఏంచేశానో ఎలాచేశానో నాకుతెలుసు కాని బుగ్గమీద ఉద్దేశపూర్వకంగా కొరకలేదు, నమ్మ్ము! నన్ను మన్నించు!! —కాగడా శర్మ

"నిన్న రాత్రి నువ్వు నన్ను రెండు మూడుచోట్ల గిల్లావు. ఇంకోచోట రక్కావు. బుగ్గంతా చూడు ఎంత మచ్చ అయిందో! ఎర్రటి ఒంటిమీద ఎంత లాక్టోకేలమిన్ రాసుకున్నా పోనంటోంది యీమచ్చ. సిగ్గేస్తోంది బయటకు పోవాలంటే...."

గారంగా గుణవడం మొదలెట్టింది ముద్దుల మంజుల.

"నిజం చెబుతున్నాను. నువ్వు నమ్మాలి. తక్కినదంతా ఏం చేశానో ఎలా చేశానో అంతా నాకు గుర్తుంది. కాని గిల్లడం నాకు తెలియదు. రక్కడం నాకు తెలియదు. బుగ్గమీద అంత మచ్చ అవుతుందనికూడా నేనువూహించలేదు. ఆ పరిస్థితిలో ఆ తిమ్మిరిలో ఏదో జరిగిపోయింది. ఉద్దేశపూర్వకంగా నువ్వు వీధిలోకి వెళ్ళలేకుండా చెయ్యాలని నేను ఏదీ చెయ్యలేదు. నిజానికి ఘాటుగా ప్రేమిస్తే ఎర్రటి బుగ్గమీద నల్లటిమచ్చ ఏర్పడుతుందన్నదికూడా నాకు తెలియదు, తెలిసుంటే కొరికేవాణ్ణి కాను. అసలు మనమిద్దరం అలా కలిస్తే యిలాజరుగుతుందన్నది కూడా నాకు తెలియదు. ఏమీ అనుకోవద్దు. నన్ను క్షమించు. దూరం చెయ్యకు. భరించలేను"—అన్నాడు కాగడాశర్మ ఓదారుస్తూ!

ఆమె నమ్మలేదు, సరిగదా ఫక్కున నవ్వింది "ఛీ–దొంగా" అంటూ!

సరిగ్గా అలాగే వుంది యీమధ్య పత్రికల్లో శోభన్‌బాబు యిచ్చిన స్టేట్‌మెంటు!

ఫార్సేమిటంటే రామారావుగారు తీసిన కర్ణకథా కురుక్షేత్రంకథా ఒకటేనని ఆయనకు తెలియదట! 'కర్ణుడితల భారతం' అన్నసామెత కూడా ఆయనకు తెలిసుండదు పాపం! కురుక్షేత్రం భారతమైనప్పుడు "కర్ణుడి తల" భారతం కాదనుకోవడంలో ఎంత అమాయకత వుందో సులువుగానే వూహించుకోవచ్చు! "అమాయకుడు" కాతపోతే శోభన్‌బాబు రామారావుగారు తీస్తున్న కర్ణ భారతగాధే అని తెలుసుకోలేడా! కాగా "కర్ణ"కు చెందిన భారతగాధకూ కురుక్షేత్రానికి చెందిన భారత గాధకూ ఏసంబంధమూ లేదని అనుకుని పనిచేసి మోసపోయాడు శోభన్‌బాబు!! పిటీ చెయ్యాల్సిందే! తప్పలేదు!


అదీ భారతగాధే యిదీ భారతగాధే అని చెప్పకుండా భారతంలోకృష్ణుడుగా శోభన్‌బాబును బుక్ చేసి మోసంచేశారు నిర్మాతలూ కృష్ణా కూడా! 'కర్ణ' గాధ భారతగాధ అని ఏమాత్రం తెలిసున్నా చస్తే చేసేవాడు కాదు శోభన్‌బాబు కురుక్షేత్రంలో!

ఆమధ్య ఓ పురాణగాధ తీస్తున్న ఓ నిర్మాత రంగారావుగారు బ్రతికున్నప్పుడు ఆయన దగ్గరకు వెళ్ళి తను తీస్తున్న చిత్రంలో దుర్యోధనుడుగా నటించమని అడిగారు. రంగారావుగారు ఎట్టకేలకు ఆ పాత్రకు ఒప్పుకుని "అదిసరే! దుర్యోధనుడుగా నేనునటిస్తున్నాను, మరిసుయోధనుడుగా ఎవర్ని బుక్ చేశావు" అని ప్రశ్నించారు. తబ్బిబ్బు పడకుండా తటుక్కున ప్రోమిస్ చేశాడు నిర్మాత "మీరెవర్ని వెయ్యమంటే వాళ్ళనే వేస్తాను" అని! పైగా అడిగాడట "సుయోధనుడి పాత్రకూడా ప్రాముఖ్యతగలదేనా" అని! రంగారావుగారి రికమెండేషన్ మీద ఆ నిర్మాత జగ్గయ్యగారింటికివెళ్ళి "దుర్యోధనుడుగా రంగారావుగారు నటిస్తున్నారు. సరిగ్గా అంతటి ముఖ్య పాత్రే అయిన సుయోధనుడి పాత్ర మీరు చేసిపెట్టాలి" అని అడిగారు! శ్రీ జగ్గయ్య యింట్లోకిపోయి నవ్వాపుకోలేక దగ్గి దగ్గి రెండు గ్లాసులు మంచి నీళ్ళు త్రాగొచ్చి "తప్పకుండా చేస్తాను గాని దుర్యోధనుడిపాత్ర నాకిచ్చి సుయోధనుడుగా రంగారావుగార్ని వేసుకోండి" అని సలహా యిచ్చారు. నిర్మాత రంగారావుగారి దగ్గరకు పరుగెత్తి శ్రీజగ్గయ్య

కూడా తెలియలేదు రామారావుగారు తీస్తున్న 'కర్ణ' కూడా భారతగాధేననీ—రెండూ ఒకటేననీ!! ఒప్పుకోక తప్పదు ప్రజలూ ఆయనఅభిమానులూ కూడా! "తక్కినదంతా ఏం చేశానో ఎలా చేశానో ఎంతసేపు చేసానో నాకు తెలియద"ని కాగడాశర్మ చెబితే మంజుల ఒప్పుకోలేదూ! కాగా కర్ణ కురుక్షేత్రాలకు చెందిన భారతగాధమీద రెండూ ఒకటేనని తెలియని శోభన్‌బాబు అమాయకత అది! తప్పుపని చేసినవాడు కోర్టుకుపోయి "ఆతప్పుడు పని తప్పుడుపని అని నాకు తెలియదు" అని చెబితే కోర్టు ఒప్పుకోదు. "ఇగ్నోరెన్స్"గా తీసిపారెయ్యదు. శిక్ష శిక్షే అంటుంది. మనం ప్రజలంగనుకా కోర్టు కాదుగనుకా ఆ నిర్మాతకిచ్చిన ఎగ్జెంప్షన్ శోభన్‌బాబు అమాయకత్వానికి కూడా యిచ్చేసి, అవసరమైతే "మనదేతప్పు"అని ఒప్పుకుని చద్దాం!ఏం చేస్తాం రెండు కధలూ ఒకే భారతగాధ అని తెలియని నటుణ్ణి, దుర్యోధనుడికీ సుయోధనుడికి తేడా తెలియని నిర్మాతనీ! చచ్చినట్టు మన చెంపలు మనమే కొట్టుకుందాం —మన ఖర్మకి!!

కర్ణ కధకూడా కురుక్షేత్రం లాటి భారతగాధ అని పాపం శోభన్‌బాబుకి తెలియక పోవడమేకాదు— అసలు రామారావుగారు కర్ణ తీస్తున్నారనికూడా తెలియకుండా ఒప్పేసుకున్నారు "కురుక్షేత్రం"లో నటించడానికి! తెలిసివుంటే అక్కడ ఆయన కృష్ణుడుగా నటిస్తుంటే ప్రతిగా యిక్కడ నటించడానికి తను ఒప్పుకుని వుండేవాడు కాదు! శ్రీరామారావు కృష్ణుడుగా నిలబడితే ప్రతిద్వంద్విగా అదే పాత్రలో నిలబడడానికి నిజానికి శోభన్‌బాబు స్పైక్చరెంత? అనుభవమెంత? ఆకళింపు ఎంత!! కర్ణ భారత గాధే అని తెలియక, అందునా రామారావుగారు కర్ణ అనే సినిమా తీస్తున్నారని తెలియక, పోతే

సిద్ధం చేసుకున్నారు. ఇదంతా ప్రజలకి తెలుసు. పరిశ్రమకి తెలుసు. అభిమానులకు తెలుసు. ఒక్క శోభన్‌బాబుకే తెలియదు. తెలిసినా "కర్ణ"గాధ భారతగాధ అని తెలియదు!! కురుక్షేత్రం కూడా కర్ణలాగే భారతగాధ అనీ తెలియదు!! ఒకవేళకురుక్షేత్రం భారత గాధ అని తెలిపినా "కర్ణ" భారతగాధ అని తెలిసుండక పోవచ్చు!!



పదిమంది తనని ఏయే భాగాల్లోకి గుచ్చి గుచ్చి చూడ్డానికి అలవాటు పడతారో ఆ భాగాల్ని అత్యవసరంగా కాపాడుకుంటూ వాటినే మరోసారి పారేస్తుంది మొగాళ్ళ ముఖాలమీద ఆడదన్నది. పరపురుషుడు తారస పడ్డప్పుడు పనిగట్టుకుని జార్చి పారేసి పైపైకి సర్దుకునే సంసారి మనస్తత్వంకూడా యిదే! అన్నద ఝమ్మఆశ పధంలో చూడచ్చు ~~ ఎత్తుపల్లాలు!

వుండదు! తెలిసివుండదు!

మాధవీ పద్మాలయవారు "కురుక్షేత్రం" తీస్తున్నట్టు తెలియగానే రామారావుగారు కృష్ణను పిల్చి కూర్చోబెట్టుకుని చెప్పారు "నీకొద్దు యీప్రయత్నం—నేను తీస్తున్నాను కర్ణ" అని! కృష్ణవినలేదు—అందుకు తగ్గ కారణం చెప్పి చక్కా వచ్చాడు. అది వేరు సంగతి. కాగా రామారావుగారు కృష్ణను పిల్చి మాట్లాడినసంగతీ కురుక్షేత్రం విరమించుకోమని చెప్పిన సంగతీ ఆనాడే కాగడాలో న్యూస్‌గా వచ్చేసింది. శోభన్‌బాబు కాగడా చదువుతారు. కాని ఆ న్యూస్ కోసమే కాగడా చదివి వుండరు ఆయనానాడు!! చదివివుంటే "అంతటి మహామహుడికి ప్రతిద్వంద్వులుగా మీరు అదేకధ తియ్యడమేమిటి? నేను అందులో చెయ్యడమేమిటి? నా దగ్గరకు ఆపాత్ర చెయ్యమని అడగడానికి రావడంలో మీధైర్యమేమిటి?" అని అడిగివుండే వాడే! కాని చదవలేదుగా పాపం! రెగ్యులర్‌గా చదివే ఏ పత్రికనైనా తన ఫ్యూచర్‌కు అవసరంఅనుకున్నాడు'బిజీ'కారణంగా చదవరాయన! చదివినవాళ్ళు చెప్పినా 'పని తొందర'లో పట్టించుకుని బుర్రకెక్కించుకోలేడు! కాగా కృష్ణను రామారావుగారు పిల్చి మాట్లాడిన సంగతులు కూడా (పత్రికల్లోవచ్చినా) శోభన్‌బాబుకు తెలియవు!! తెలిసివుంటే రామారావుకు ప్రతి ద్వంద్విగా "కృష్ణ సంస్థలో" కృష్ణుడు వేషంవెయ్యడానికి ఒప్పుకుని వుండేవాడు కాడు!!!

తనకు తెలియని సంగతులూ సందర్భాలూ ఎన్నో జరిగాయి గనుకనూ, అజ్ఞానంగా అమాయకత్వంగా తను ఆయా సందర్భాల్లో యిరుక్కుపోయి చెయ్యరాని "కృష్ణ" పాత్ర చేసేశాడు గనుకనూ యీనాడు శోభన్‌బాబు పశ్చాత్తాపపడుతున్నాడు! బాధపడుతున్నాడు! భయపడ్డాడని మనం అనకూడదు

కర్ణ భారతగాధ అనీ కురుక్షేత్రం కూడా భారతగాధేననీ తెలియదు శోభన్‌బాబుకి! ఒప్పుకోక చస్తామా!! ఒప్పుకుని తీరాలి!!!

గాని రామారావుగారి "మెచ్చుకోలు" కోసం ఎంతో తాపత్రయ పడుతున్నాడు! బుద్ధిమంతుడు! తప్పన్నది అజ్ఞానంలో అమాయకత్వంలో లక్షమంది చేస్తారు. కాని యిలా"తప్పు జరిగిపోయింది" అని ఒప్పుకునే బుద్ధిమంతులు ఎంతమంది ఉన్నారీ పరిశ్రమలో! హేట్సాఫ్ అనచ్చు శోభన్‌బాబును యీగొప్పతనానికి! ప్రత్యేకించి చెయ్యొచ్చు ఘన సన్మానం!

గత సంచిక "కురుక్షేత్రం" సమీక్షలో కాగడా రాసింది, కురుక్షేత్రంలో ఘట్టుమార్కు కృష్ణుడిదేననీ శోభన్‌బాబు కడు చక్కగా చేశాడనీ! కురుక్షేత్రం చిత్రాన్ని చూసిన రాత్రే కాగడాశర్మ శోభన్‌కి ఫోన్‌చేసి చెప్పాడు అత్యున్నతంగా రాణించావని. శోభన్ థ్యాంక్స్ చెప్పాడు శర్మకి. నిజానికి శోభన్‌బాబు గొప్పగా చేశాడు ఆపాత్రలో. కృష్ణకు పట్టుమని నాలుగు మంచి ఘట్టాలుకూడా లేవు. అదీ కాగడాశర్మే రాశాడు సమీక్షలో. ఫోన్‌లో శర్మ చెప్పినదానికి పొంగిపోయాడు బాబు. కాని....ప్రజల్లో రియాక్షన్ వచ్చింది ఎందుకొచ్చిందో గాని! సుడిగుండాలు చిత్రాన్ని ఒప్పుకోలేని ప్రజలు కృష్ణపాత్రలో అనూహ్యంగా రాణించిన శోభన్‌బాబును కూడా అలాగే త్రిప్పి కొట్టారు. నిజానికి "ఛీ" అన్నారు కొందరు! అనక పోతే వాళ్ళు ప్రజలుకారు! ప్రజలు ఎప్పుడెవర్ని ఛీ అంటారో ఎప్పుడతగాడికే దండలువేసి సన్మానిస్తారో తెలియని శోభన్‌బాబు నమ్మేశాడు తను ఆ పాత్రలో రాణించలేదని! కనుకనే తన పాత్రకొచ్చిన మార్కుల్ని ఒక విధంగా చెప్పుకుంటూనే "రామారావుగారు చేస్తున్నారని తెలిస్తే నేను చేసేవాణ్ణి కాద"న్నారు లౌకికంగా! లౌకికం అనకూడదు .నిజానికి అమాయకత్వమేగామరి!! ప్రజలు "ఛీ" అంటున్నారని తెలిసిన తర్వాత శోభన్‌బాబే కాదు ప్రఖ్యాత రాజకీయ వేత్తలుకూడా ప్లేటు ఫిరాయించక తప్పదు—మనుగడ కోరుకున్న వాడైతే! కాగా శోభన్‌ను "పిటీ" చెయ్యవలసిందే!!

ఇవన్నీ ఒదిలేస్తే కురుక్షేత్రం చిత్రనిర్మాణం మీద బాధ కలిగిన రామారావుగారి వల్లనయితేనేమి, మరొకరి వల్లనయితేనేమి వాహినీ స్టూడియో అధినేతలు కురుక్షేత్రం షూటింగుకు ఫ్లోర్స్ లేవన్నారు ఆనాడు. కాగా "కురుక్షేత్రం" షూటింగు "వాసూ" స్టూడియోలో ప్రారంభమైంది, కృష్ణ తీసిన చిత్రాలన్నీ దాదాపు వాహినీలోనే తీశాడు. యీచిత్రానికి మాత్రం తొలుత ఫ్లోర్స్ లేవన్నారు దాని అధినేతలు అన్ని ఫ్లోర్సూకూడా ఖాళీగావుండగానే! 'వాసూ' స్టూడియోలో ప్రారంభోత్సవానికి పత్రికలవారు వెళ్ళారు. శోభన్‌బాబు తొలిరోజు పాల్గొన్నాడు. ఇక్కడ ఎందుకు వేసారు సెట్? వాహినీ ఏమైంది? అని అడగలేదు! అదే గమ్మత్తుమరి! అమాయకుడు కాకపోతే అడగడూ! తప్పకుండా అడుగుతాడు! కాని శోభన్‌బాబు అమాయకుడు!! ఏదీ తెలియదు!!

ఆ తర్వాత పెద్ద స్టూడియోలు కురుక్షేత్రానికి ఫ్లోర్స్ యివ్వడానికి నిరాకరించాయని కాగడా రాసింది. ఆసంచిక కాగడా కూడా చదవలేదు శోభన్‌బాబు! "తీరుబడి" లేక కావచ్చు!!! వూరు కోడై కూసింది కుర్రవాడు తీస్తున్న చిత్రంమీద పెద్దవాడైన రామారావుకింత కక్ష అని! అదీ తెలియదు శోభన్‌బాబుకి!

శోభన్‌బాబు కృష్ణుడుగా పరాక్రమించాలనుకున్నాడు. అందుకో బ్రహ్మాండమైన అవకాశం దొరికింది 'కురుక్షేత్రం'లో. పెద్ద వాళ్ళిద్దరూ ఒకటైనప్పుడు

(తరువాయి 15 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

(7 వ పేజీ తరువాయి)

పరిగణించను. నన్ను చూస్తే చాలామంది అనుకుంటున్నట్టు చాలామందికి భయంకాదు వున్నది—నేను చెప్పే మాటల్లో వున్న నిజాయితీని కాదనలేక అవునంటున్నారు. నేను రాసే రాతలే మరొకడు రాస్తే మర్నాడుండడు పరిశ్రమలో. ఎందుకంటే—చెప్పే విధానం చేతగాక!

మీ జవాబులు పూర్వంలా కాకుండా మరీ చాంతాడులా పెరిగి పోతున్నాయి. కాస్త లెంక్తు తగ్గించ కూడదు?

కొన్నిచోట్ల "లెంక్తు" అన్నది యెంతుంటే అంతేచాలు, కొన్ని కొన్ని చోట్ల అవసరానికి తగినట్టుగా పెంచాలి. ఆపొడుగు లేకపోతే ఛీయంతేనా అంటారు కొందరు! కనుకనే హనుమంతుడి వాలంలాగ ఎదటివాళ్ళ సంతుష్టి మేరకు చిన్నదీ పెద్దదీ చేసుకుంటున్నాను నేనుఅప్పుడప్పుడు!

జి. జయరాజు—నరసాపురం

నాకు జయసుధను సొంతం చేసుకోవాలని వుంది. మీ సలహా?

నాకేఅభ్యంతరమూ లేదు. చేసుకోండి. కాని అప్పుడప్పుడు—కనీసం ఎప్పుడైనా—మందు పార్టీకి పిలుస్తూ వుండండి! అంతే చాలు!

ఆమధ్య విశ్వనాధ్‌గారూ దాసరీ "యీ యుగం సగంనీది సగంనాది"అని పంచేసుకున్నారు! ఇప్పుడు?

విశ్వనాధ్ తన సగాన్ని మిగిల్చేసుకున్నాడు సిరిసిరిమువ్వతో. దాసరి అనవసరమైన గుంపును చేర్చుకుని ఆ సగాన్ని ఖర్చు పెట్టేసుకున్నాడు! ఎంతున్నా ఆగదు ఖర్చు పెట్టేస్తుంటే!

వై. ఎల్. శర్మ—పాకాల

ఓమనిషి తిరిగిచూడు చిత్రాన్ని మద్రాసులో చూశాను. విధవముండ వేషంలో కనిపించినా కె. విజయను మరచిపోలేక పోతున్నాను. ఆమెమీద మీ అభిప్రాయం?

నేనూ మరచిపోలేక పోతున్నాను ఆ పొడుగూ ఆ సుతిమెత్తని అంద చందాలూ కళ్ళలో కనుపించిన ఆ కాంతీ చూసి. కాని ఏంలాభం—రామానాయుడిలాటి వాళ్ళు మంచి వేషం యిచ్చి ప్రోత్సహించకపోగా గాలిస్తున్నారు మరి! కొందరు కొత్తపిల్లల కోసం! వాణిశ్రీకిచ్చినా ఆ పాత్రను అంతరక్తి కట్టించలేదు. అది నిజం! మనం చెప్పే నిజాల్ని పరిశ్రమ యిప్పుడు కాకపోతే ఒకనాడు ఒప్పుకున్నా మనల్ని మాత్రం ఒప్పుకోదు కె. విజయ! ఇదీ నిజమే!!

మీరిలా ఆడవాళ్ళందరిమీదా పచ్చినిజాలూ యదార్థ విషయాలూ రాసుకుంటూ పోతే ఎవరు రానిస్తారు మిమ్మల్ని ఎవరి యింటికి మాత్రం?

నిజం చెబుతున్నాను. నేను ఏనాడూ ఎవరియింటికీ వెళ్ళలేదు. వెళ్ళనుకూడా! యీ రాతలే లేకపోతే నా యింటికెవరు వచ్చివెడతారు గనుక!! ఓ రోజున మా మంజుల భరతనాట్యం చేసింది పొరుగూరు పోయొచ్చి—నేను లేనప్పుడు ఓరాత్రి ఎవరో ఇద్దరాడపిల్లలు వచ్చి వుండి వెళ్ళారని! —ఎవరు వాళ్ళని చిందులు! ఏం చెప్పను? అప్పటికీ చెప్పాను—ఇంత రాస్తావుగదా ఎంత చేస్తావు అని ఛాలంజీ చెయ్యడానికొచ్చారు, ఓడిపోకుండా నన్ను నేను కాపాడుకుని నీకు పేరుతెచ్చాను అని!!

పరాయివాడి భార్యగురించి అసలు ఆలోచించడమే తప్పు. సంబంధం పెట్టుకుంటే ఎంతపాపం?

మానెయ్యండి, ఎవడు పెట్టుకోమన్నాడు మిమ్మల్ని పాపం? "నువ్వు చేసేది నువ్వు చెయ్యి. అది నీ కర్తవ్యం ఆ తర్వాత నేనున్నాను" అని చెప్పలేదా గీతలో కృష్ణభగవానుడు! సగం పెట్టి అమ్మో మేనత్త అనలేదతడు రాధ పక్కలో!! తాను నిర్వహించిందే మన్ని ఆచరించమన్నాడు! రెండు భారతాలు చూశారు, గీత ఒంట బట్టలేదా మీకు?!

పదిహేనేళ్ళ కన్నెపిల్లకు కామం పుడితే ఆ కామానికీ పెళ్ళయి కాపురం చేసుకుంటున్న ముప్ఫయ్ ఏళ్ళ ప్రౌఢకు కామం రగిలితే ఆ కామానికీ తేడా ఏమిటి? రెండూ-సపోజ్-నాకే తగిలితే ఎలా వ్యవహరించాలి నేను!

మీదకు లాక్కునేప్పటికే సగంనీరు కారిపోయి అదోలా అచేతనంగా వాలిపోతుంది కన్నెపిల్ల. ఆతర్వాత మీరేం చేస్తున్నారో చూడలేక పోవచ్చుగాని యీ లోకంలో వున్నానన్న ధోరణిలో వుండదు ఏ లోకంలోనో పడిపోయి! మీరు చెప్పిన రెండోరకం అలాకాదు! మొదట మీరు ఓడిపోక తప్పదు ఎంతో కొంత! ఆతర్వాత రెండురౌండ్లు దానికీ నాలుగు మీకూ పోసుకుని అప్పుడు చెప్పండి మీ తడాఖా ఏమిటో! పదిమందికి "యిడ్లీ"కి పనికొచ్చే పప్పు ఎంతసేపు రుబ్బాలో అంత టైమ్ తీసుకోవచ్చు మీరు. ఇదే పని పొరబాటున అభం శుభం కాల వ్యవధీ తెలియని కన్నెపిల్ల దగ్గర మాత్రం చెయ్యకండి వాంతులు చేసుకుని రసాభాసు చేసి పారేస్తుంది కంపెనీ!!



పట్టుచీరల్లో పైట బిగుంపుల్లో నలిగి నలిగి కమిలి కమిలి కుళ్ళిపోయేవి పూర్వ కాలపు ఆడదాని ఎత్తులు. ఎమర్జన్సీ రిలాక్సు చేశాక బైటపడ్డ డిటెన్యూల్లా స్వేచ్ఛగా గాలిపీల్చుకుంటున్నా యిప్పుడు! తనకున్న బరువుల్ని బాహాటంగా ప్రదర్శించాలన్న కలకాలపు కోరికను తన్మయతతో తీర్చుకుంటోందీనాడు ఒళ్లున్న ప్రతి ఆడపిల్లా. ఎంతమంది తనకేసి చూస్తున్నారన్నదే ఒక సంతృప్తి యీకాలపు కాలేజీ పిల్లకు! "రాజా కోరిన రోజా"లో సుతారంగా సువిశాలంగా ఎదిగిన శకుంతల ఎత్తులివి!

మొన్న మళ్ళీ చూశాను 'అంతస్తులు' సినిమా. భానుమతి ఎంతబాగుంది లంగా పైకెత్తి క్రిందికి దులిపినప్పుడు? ఆపరువాలు ఎవరికున్నాయి యిప్పటి తారల్లో? కాని భానుమతి యిప్పుడు నాకు యీ 'యింతటి లావు' రూపంలోదొరికి నువ్వే కావాలంటే నేనేం చెయ్యగలను! నిజం చెప్పండి?

ఎంత లావెక్కినా ఎంత వయస్సు పెరిగినా ఎవరైనా దొరుకుతారేమోగాని భానుమతి మీకు దొరకదు. అది నిజం! కాకినాడ సూర్యనారాయణపురంపోయి అంతటి లావున్న దాన్ని ఒకదాన్ని ఎన్నుకుని భానుమతిని తల్చుకుంటూ గడిపెయ్యండి రాత్రి. భానుమతే మళ్ళీ పుట్టొచ్చు అక్కడ! ఇది సైన్సు—నమ్మాలి మీరు!!

ఎమ్. ఎస్. రెడ్డి—కాకినాడ

తను నటిస్తున్న ఒక చిత్రానికి చెందిన నిర్మాత దర్శకుణ్ణి తనకళ్ళముందే ఒక జూనియర్ ఆర్టిస్టు లాగి లెంపకాయకొడితే అక్కినేని ఎలా వూరుకున్నట్టు? తన దర్శకుణ్ణి కొడితే తనను కొట్టినట్టు కాదా?

ఛస్తే కాదు! ఎలా అవుతుంది మీరు చెప్పినట్టు? అంతకుముందు అతడెన్నిసార్లు కొట్టివుండడు గనుక ఆమెను. మర్నాడు లేవలేనంత గట్టి గట్టిగా! తగినంత చనువులేనిచోట కొట్టడాలూ వుండవు, కొట్టించుకోవడాలూవుండవు! అందుకే అక్కినేని తమాయించుకున్నారు అదో 'ప్రణయకావ్యం'గా భావించి — రసస్పందనకు వచ్చి! మనం కొట్టడానికి మనకెంత చనువుందో వాళ్ళు కొట్టడానికి వాళ్ళకీఅంతే వుంటుంది అధికారం. కొట్టేచోట్లూ కొట్టించుకునేచోట్లూ వేరుకావచ్చు! అది వేరు సంగతి! ఏం—ఆపిల్ల నన్ను కొట్టినా నేను పడతాను, అంతే కాదు అక్కినేని అడ్డొస్తే ఆయన్ని నేను తిడతాను నీకు బుద్ధుందా మాకథలోకి నువ్వు దూరతావేమిటని!!

సుదర్శన్—భీమవరం

తారలను అక్కయ్యలుగా భావించి ఉ... రాలు వ్రాసే వారి మీద మీ అభిప్రాయ...

ఎవడికీ ఎవత్తీ అక్కయ్య కాదు. అలా సంబోధిస్తే తప్ప ప్రత్యుత్తరం రాదన్న భయం మాత్రమే అది. పరాయివాళ్ళ యింటికెడితే పిల్లని చేతికందిస్తూ తల్లి చెబుతుంది "మామయ్య దగ్గరకు వెళ్ళు" అని! ఆమె మన చెల్లెలా! మనం ఆమెనేదో తప్పుడు దార్లోకి మళ్ళిస్తామేమోఅన్నభయమైనా కావచ్చు—మళ్ళించమన్న అంతరాంతరాల్లోని వాంఛకు ప్రతిరూపమైనా కావచ్చు అది! అలాగే కుర్రాళ్ళు కూడా చెడిపోతున్నారీ మధ్య హైదరాబాద్ కొజ్జాల్లా! లేకపోతే తగినంత చనువులేని దాన్ని అక్క అని ఎలా సంబోధిస్తున్నట్టు! అతగాడి అక్కయ్య కిస్తా— నిజానికీ విలువ?!

ఎడిటర్స్ మెయిల్

(6 వ పేజీ తరువాయి)

ఓపికుంటే, ఓగంటసేపు అటో యిటో తేల్చుకోగలమన్న నమ్మకం వుంటే, అందాలూ ఆడతనాలూ ఎక్కడైనా కనబడతాయి: నాలుగొందల మైళ్ళ దూరానికి చెందిన తీరని కోరికలు పెంచుకోక, పెళ్ళాం సినిమాకెళ్ళిన సమయానికి పడుచు "పని"పిల్లను పిల్చుకునిఅదేదోఆవిడకు ధారపోసెయ్యండి! సంతోషిస్తుంది!!

యస్. హుస్సేన్‌పీరా — నంద్యాల

శర్మగారూ! యీ లోక్‌సభ ఎన్నికలకు మీరు పోటీ చెయ్యకూడదు? మేం సహకరిస్తాం?

ఎవరి సహకారం ఎంత చచ్చేంతగా లభించినా నాలాటి వాళ్ళు గెలవగల ఎన్నికలు కావివి! కాంగ్రెస్సే గెలుస్తుంది. అధికారంలో వాళ్ళే వుంటారు. ప్రతిపక్షాలు శతధా సమసిపోతాయి! పింజల సుబ్బారావు 'సీతాకల్యాణం'లా మట్టి కొట్టుకుపోతాయి!! బాపినీడు మన్మధలీలల్లా ఓట్లన్నీమాకేపడతాయి! మా అన్నభావం నాకుండగా వేరే పోటీ ఎందుకు? ఎవడు గెల్చినా నేను గెల్చినట్టే. మీ సహకారం విధిగా తప్పక మన్మధలీలలకే లభించునుగాక!!

కె. వి. సత్యనారాయణ — అనకాపల్లి

విజయవాడలో జరిగిన నందీఎవార్డుల మీద మీవ్యాఖ్య?

నేను పెట్టిన పిండాలు మాతాతయ్యలు తిన్నారో లేదో నాకనవసరం — కాని పెడుతూనే వున్నాను ప్రతి ఏటా 'రాతల్లో యిన్ని బూతులు' రాస్తూ కూడా సెంటిమెంటు ఒదులుకోలేని శద్దినాలు! "అపః పిండాన్నుద్ధారియిష్యే" అంటే "ఉద్ధారయా"అనాలి మనంకూడా! బాగుండదు లేకపోతే!

ధరలు అన్నీ తగ్గాయి. కాని కాగడా ధర?!

మీ బ్రతుకు హోటలుభోజనం మఠం నిద్రాగా కనిపిస్తోంది మీప్రశ్న చూస్తే! ఏ ధరలండీ తగ్గాయి? ప్రొహిబిషన్ రైడ్స్‌తో మద్రాసులో 'మందు' ఖరీదు మండిపోతోంది. బ్రోతల్ రైడ్స్‌తో ఆంధ్రాలో అమ్మాయిల ఖరీదు మరీ ఎదిగిపోయింది: ఏది ఆగిపోయింది అని ప్రశ్నిస్తే ఎవడు చెప్పగలడు యిది ఆగిపోయింది అని! 'ఫ్రీ'గా వచ్చిందని సంతోషిద్దామా — పూర్వం యాభై ఖర్చయే దానికి యిప్పుడు మూడొందలౌతోందని బాధపడదామా! ఏడాది క్రితం ధరలు తగ్గాయి, నిజమే. ఎందుకు? — "హెచ్చు కొరకు"!



జయలలితను తడిపి చూపించడంకోసం యింతమందిని తడిపి రసాభాస చేశాడు దర్శకుడు "అన్నదమ్ముల శపథం"లో. విస్కీ బాటిల్‌లో కిక్కుంటుంది నిజమే. ప్రక్కనే పెడితే ఆముదం బాటిలు! తడపడానికి ప్రతి ఆడదీ పనికిరాదన్న సత్యం ప్రేక్షకులకు తెలిసినంతగా కనకలక్ష్మి పిక్చర్స్ వారికి తెలియకపోవడం విచారకరం! కొందరు మరీ గిడసబారి పోయారుపాపం!!

ఎస్. ఆర్. అవధాని — రాజమండ్రి

ప్రతినటుడూ అతడి కీర్తికిరీటంలో యీ పాత్ర ఒక కలికితురాయి అనో నటజీవిత యాత్రలో మైలురాయి అనో వేసుకుంటూ వుంటాడు. కలికితురాయి అంటే అర్ధం? అలాగే మైలురాయి మీద మీవ్యాఖ్య?

కలికి అంటే ఆడది. తురాయి అంటే నా ఉద్దేశంలో ఒకజీవికో ఒకపక్షికో చెందిన అమూల్యమైన (ఎక్కడా లభించనిది గనుక)యీక! కాగా రెండూ కలిపితే "ఆడదానియీక" అనుకోవచ్చు (క్షమించాలి — నాకు తెలుగు సాహిత్యం తక్కువే తెలుసు)! పోతే మైలురాయి! ఎన్నేళ్ళయినా ఎన్నికార్లు పోయినా చచ్చినట్టు అక్కడే నిలబడి వుంటుంది, కదలదు — ఎదగదు! కొంతమంది ఆర్టిస్టుల్ని చూస్తుంటే వాళ్ళ ప్రకటనలు చూస్తుంటే మా డాక్టరుగారన్నారు అది మైలురాయి మాత్రమేకాదు, డెఫినెట్‌గా 'మైల' రాయి కూడా అవుతుంది అని!

పి. త్రిమూర్తులు....సామర్లకోట

మీరూ కృష్ణగారూ చూడ్డానికి అమాయకులులా అయ్యోపాపం అన్నట్టు కనిపిస్తారు. కాని మీరు చేసేపన్లు?

మేము అక్కినేని ఏకలవ్య శిష్యులం! బొటనవ్రేలు యిచ్చే వాళ్ళం మాత్రం కాదు! ఏపనిచేసినా చేయించుకునే వాళ్ళకి తృప్తిగానే చెయ్యాలన్నది మా ముగ్గురికీ జీవిత ధ్యేయం. అక్కినేని ఓడిపోయినచోట్ల కూడా నేను గెలిచిన ఉదంతాలున్నాయి, కావాలంటే అడగండి కృష్ణకుమారిని!

సి. సుబ్బణాచారి — రాజమండ్రి

కురుక్షేత్రంలో దుశ్శాసనుడి పాత్ర మీరు వేసి వుంటే ఎంతబాగుండేది?

జగ్గయ్యగారు కర్ణపాత్రకు ఒప్పుకోలేదు. అలాగే నేనూ ఒప్పుకుని వుండేవాణ్ణికాను ఎంత బ్రతిమాలినా! ఒకవేళ ఒప్పుకున్నా శోభన్‌బాబుతో ఒకఅండర్‌స్టాండింగ్‌కు వచ్చివుండేవాణ్ణి జమునకు వస్త్రాపహరణంలో చీరలు సప్లైయ్ చెయ్యవద్దని. కావాలంటే మరోలక్ష నేను యిచ్చివుండేవాణ్ణి శోభన్‌బాబుకు! అప్పుడు తేలేది కురుక్షేత్రమో — కర్ణో — ఏది సక్సెస్సో!

జమునకు బదులుగా ద్రౌపదిగా జ్యోతిలక్ష్మినే వేసివుంటే?

నువ్వు విప్పేదేమిట్రా నాచీర — అంటూ ముందు జర్కులతో మూడు గజాలు గెంటుకుంటూ పోయి, తనే విప్పిపారేసి "యింతేగదా, యింకేం చూస్తార్రా మీరు" అని అడిగుండేది దుర్యోధనుణ్ణీ కర్ణుణ్ణీ — కర్ణలో దుర్యోధనుడు మన ఉభయ వంశాల్లోనూ పతివ్రత లేవరని అడిగినట్టుగా! ఆదెబ్బతో అశ్వత్థామలా గెడ్డం పెంచుకుని కర్ణుడు అడవుల పాలైపోయేవాడు! యుద్ధం దాకాపోయేది కాదు కథ!

ఎస్. ఆర్. అవధాని — రాజమండ్రి

కర్ణలో ద్రౌపది శారద. కురుక్షేత్రంలో ద్రౌపది జమున. శారదకంటె జమున అందంగా ఎత్తుపల్లాలతో ఎంతో మురిపించింది అయిదుగురు మొగుళ్ళు అవసరమే అన్నంతగా! సన్నంగా పీలికలావున్న కర్ణలోని ద్రౌపది (శారద) నాకు కర్ణుడుకూడా కావాలనివుంది అని అడగడంలో ఔచిత్యం? ఒక్కణ్ణి భరించలేదేమో అనిపించిన ఆడదానికి అయిదుగురుండగా మరొకడు కావాలా? హ్యూమర్‌గా లేదూ ఆ సన్నివేశం?

అక్కడే, మీలాటి పాఠకులకు (క్షమించాలి) కొన్ని తెలియవని చెప్పడానికి సాహసిస్తున్నాను. సన్నంగా పీలికలావున్న దానికే కావాలి ఏదైనా ఎంత సుఖమైనా. బాడీ'యీజ్'లో వుంటుంది: తూరీగలా ఎగురుతుంది. కదులుతుంది. కరిగి కరిగి కవ్వించి కవ్వించి కసి తీరకపోతే కిందపారేసి మీదకు విజృంభిస్తుంది. బరువైనది అలాకాదు: నూటికి అరవైమంది బరువైన వాళ్ళు పుస్తకాల్లా పడుకుంటారు నీ ఖర్మ నువ్వనుభవించు, చెమట్లు కక్కుకో. నాకేదీ అవసరం లేనట్టుగా! రక్తానికి బదులు కొవ్వు ఎక్కువగా పెరగడంవల్లా ఆశలకు బదులు అహం ఎక్కువగా పెరగడంవల్లా వచ్చే యిబ్బందులవి! కర్ణలో ద్రౌపది వర్చనాలిటీనిబట్టి ఆమెకు మరొకడూ మరో సుఖమూ కావాలన్నది నిజం — నిజం!!

'రాజా'లో జయసుధను మరపించింది అపర్ణ. ఎలావుంది మీకు?

నాకు బాగుండలేదు. బాగుండదుకూడా. అక్కరకురాని చుట్టాన్నీ మ్రొక్కినవరమీని వేల్పునీ ఎక్కినతర్వాత పరుగెత్తని గుర్రాన్నీ తక్షణం ఒదిలెయ్యమన్నాడు సుమతీ శతకకారుడు. అయిదేళ్ళ క్రితం మరచిపోయాను ఆమెను: నిర్మాతలు మరచిపోలేని పరిస్థితిని సాధించుకుందిప్పుడు'తుప్పలచాటు సినిమాల' ధర్మమా అని! అందగత్తె

ఎడిటర్స్ మెయిల్

లకు కావలసింది కేవలం వేషాలూ వ్యాపారమే కాకూడదు! తమశక్తికి దీటైన ఎదుటిశక్తిని కూడా గౌరవించాలి. గుర్తించాలి. దండంపెడితే ఆశీర్వదిస్తాడు దేవుడు. అంతకంటె గొప్పది కాదు అపర్ణ!!

బి. దివాకరరావు— మోదుకూరు

కొత్త హీరో నరసింహరాజుమీద మీ అభిప్రాయం?

ఒకప్పుడు'సహకరించ'మని అడిగారు. నాకు సదభిప్రాయమే వుంది. కాని 'నీడలేని ఆడది' తర్వాత ప్రభకిచ్చిన అవకాశాలు నరసింహరాజు కివ్వలేదు పరిశ్రమ! మగాళ్ళు వాళ్ళ కృషితో వాళ్ళు పైకిరావాలి నాయనా అన్నాను! యిప్పుడు కేవలం పట్టుదలతో పైకొచ్చాడు. వస్తాడు, కాని నేను రెండు చోట్ల కనిపించానీ మధ్య. సరిగా పలకరించలేదు! 'హీరో' ఫీలింగ్ వచ్చేసింది! రావాలనే కోరుకుందాం!

కె. ఎస్. ఆర్. స్వామి—రాజమండ్రి

ఒక తెలుగుక్యాలండర్‌పత్రికలో యీమధ్య మీమీద ఓవ్యాఖ్య వచ్చింది. చదివారా? చదివితే మీజవాబు?

పూర్వంనాకు చదవడానికి కొన్నిపత్రికలుండేవి. 'శంకర్స్‌వీక్లీ' నాకర్మకాలి నిలిచిపోయింది, 'మదరిండియా' చచ్చి ఒడిపోయింది. 'బ్లిడ్జ్' ఫక్తుకాకాపత్రిక అయిపోయింది. 'కరెంట్' చదవలేక చస్తున్నాను. కృపలానీ 'విజిల్'అప్పుడే పోయింది. "థాట్" ఏనాడో ఆగిపోయింది.ఎమర్జన్సీతర్వాత'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'కి హార్ట్‌స్ట్రోక్ వచ్చింది. మౌంట్ రోడ్‌లోదొరికే "న్యూస్‌వీక్" 'టైమ్' 'ట్రిబ్యూన్'దొరకడంలేదు.ఏం చదవనిప్పుడు!మీరుఅదృష్టవంతులు— కనీసం మీకొకకాగడావుంది చదువుకునే పత్రిక! నేను దురదృష్టవంతుణ్ణి. నాకా అదృష్టంలేదు! మీరడిగినప్రశ్నతర్వాత ఇప్పుడదేమిటో చూస్తాను. దేనికైనా ఎవరికైనా సమయం దొరికినప్పుడు చెప్పాలి జవాబు!

ఇద్దరు దంపతులున్నారు. ఇద్దరూ నలుపే అటూఇటూగా. కాని ఎర్రటిబిడ్డలు పుట్టారు. మరోదంపతులున్నారు, ఇద్దరూఎరుపే. కాని నల్లటి బిడ్డలుపుట్టారు. ఏమిటీవిచిత్రం?

విచిత్రమేమీలేదు. పలుచోట్ల సర్వసహజం. నల్లటి ఆడపిల్ల ఎర్రటివాణ్ణి కామించి అనుభవిస్తేనూ పుట్టవచ్చు. లేదా ఆ ఆడది తనమనస్సులో ఇష్టమైన ఎర్రటి అందగాణ్ణి తల్చుకుంటూ భర్తతోపాల్గొంటేనూ పుట్టవచ్చు.తప్పూ వుండవచ్చు. తప్పులేకుండానూ జరగవచ్చు. అదంతా శారీరక సాంకేతిక తత్వ శాస్త్రం!



ఇదోరకం "కమర్షియల్ ఆర్టు" యీ రోజుల్లో సరైన సరుకు కరువైపోయిన మగవాళ్ళకియీసుందరదృశ్యాలు సహజంగా "కాబెరే" హోటల్స్‌లో దొరుకుతాయి. ఇది కాబెరే కాదు. కిందా మీదా పడుతోంది తోటపద్య జయమాలిని. ఎగిరి మీదపడగల మగవాడు ఎదురుగావున్నప్పుడు యింతగా తన పైత్తవలసిన ఖర్మ కాలదు ఆడదానికి. అవతలున్న మగవాడెవడన్నదీ జయమాలినికి యింత దురదృష్టం ఎందుకుపట్టిందన్నదీ "దేవుడున్నాడు జాగ్రత్త"లో చూడగలరు ప్రేక్షకులు!

కె. వీరభద్రం—ఇడుపులపాడు

భరించలేకపోతున్నాను — ఒక చచ్చు జర్నలిష్టు మిమ్మల్ని విమర్శించాడు. తన కంటె మీరు తక్కువన్నాడు.!?

ఛీ కెందుకా వృథా క్రోధం! ఎవడికంటె మనంగొప్ప — నిజం చెప్పండి! ఎవడి ఆనందం వాణ్ణి అనుభవించనివ్వండి. నా దృష్టిలో నాకందరూ గొప్పవాళ్లే! నేను సమాధానం చెప్పాలన్నారుగా! చెబితే — భరించేస్థితికి వాణ్ణి తేవాలి మనం! ఈ జవాబుల తర్వాత అక్కణ్ణుంచి మరోజవాబు వచ్చిందా,అప్పుడు విప్పుదాం అసలు భారతం!

రంభ ఊర్వశి మేనకలలో నాకు హలం బాగుంది, ఎందుకంటారు?

జయమాలినిని మనం చాలాకాలంగా చూసేశాం. ములక్కాడలు మిగిలాయి! రోజారమణినిచూశాం యిటీవల అనేక చిత్రాల్లో. బాగా నటిస్తోంది. కాని వెక్కుల్లో కక్కూస్ ఊడ్చడానికొచ్చే పాకీపిల్లే బాగుందనిపిస్తే అది మన తప్పుకాదు. కొద్దికాలంలోనే గిడసబారిపోయింది. కాగా వున్నవాళ్ళలో హలం పర పురుషునికోసం నిరీచిపోవడమూ, ఆ విగ్రహమూ ఎత్తు పల్లాలమీద కెమెరామేన్ చూపిన పనితనమూ అన్నీ పనిచేసివుంటాయి మీమీద! అదృష్టవంతులు!!

ఎందు గుడుగుడుగాలను పల్లెసీమలో జయసుధ నడుందాకానే తడుపుకుంది పరిణీ నీళ్ళలో దిగి. పైన తడవనవసరం లేదనుకుందా?

అందాల్ని పైనుంచి క్రిందికిచూడాలన్న తపన అతిశయించి పోయిందిఈకాలపు హీరోలకి. ఏవి అత్యంత ప్రధానమో అక్కడ తడిస్తే చాలనుకుని ఆరుబయటగా వెళ్ళిపోతున్నారుటాక్సీలను వైటింగ్‌లో పెట్టి!

పల్లెసీమలో గుమ్మడిపాత్ర చూశారుగదా? ఎందుకింత అలాటిపాత్రలు ఒప్పుకుంటారు?

గ్యారంటీగా అడిగిన పైమెకి డబ్బిచ్చే పాత్రలు కొన్నేవుంటాయి అలాటివి. పాపం ...భరితీయుడల్లో ఏమొస్తుంది ఎంతపాడినా గొంతు దెబ్బతినడం తప్ప

కొత్తగా పైటవేసుకున్నపిల్ల ఓణీలా జయసుధ పైట (పల్లెసీమలో, చీటికి మాటికి అన్నిసార్లు జారుతుందెందుకు

బ్లౌజుగుడ్డ నునుపులతోబాటు సైజులన్నది పెరిగినకొద్దీ ఓ చింపచోట వుండిచావదు ఓణీ అన్నది. కొత్తగా ఓణీవేసుకున్నపిల్లకు అన్నిసార్లు జారవలసిన ఖర్మే మొస్తుందిగనుక! ఒకవేళ కొన్నజారినా జారకుండా చుట్టు తిప్పి నడుముకి బిగించేసుకుంటుంది. జయసుధబిగించుకుకూర్చుంటే"బాక్సాఫీసు"ఫలామనిక్కొడుతుంది పల్లీ!

అంచులపొంగిన అపర్ణపొంకాలు పెద్దకిక్. "రాజా"చిత్రంలో. ఏమంటారు?

కాని ఆచిత్రాలకు ఏమాత్రం డబ్బులొచ్చినా అదంతా మాప్రతిభే అంటారు హీరోలు. పసలేని కథకు ప్రాణంపోశాయి బలంగా ఏపుగా ఎర్రగా అరటిమానుల్లా ఎదిగిన ఆ మొదళ్ళు. అరటిమానులమీద మోజుతో ఓరోజున ఓచక్కని తోటకెళ్ళాను. పక్కనుంచి జరజరామని విమానం హోరుతో పరుగెత్తింది ఓనల్లతాచు. అందాలున్నాయిగదా అని సదా అటే దృష్టిపోనిస్తే పురుగూ పుట్రా కూడా తారసపడవచ్చు! జాగ్రత్త!

స్లీవ్‌లెస్ జాకెట్లు అంటేపోలేదూ చంకజాకెట్లు అంటారేమిటి మరీ పచ్చిగా అచ్చతెలుగులో?

చెప్పానుగా ఇంగ్లీషులో మనం ధర్డ్ ఫారం గ్రాడ్యుయేట్లమని! మన కొచ్చింది అచ్చతెలుగూ పచ్చితెలుగే!

అందమైన ఆడపిల్లలకు ఎన్నోవుంటాయి ఎస్సెట్సు. కాని యీ మధ్య మీరు 'బాహుమూల రుచుల'మీద పడ్డారేమిటి?

ఇప్పుడొస్తున్న కొంతమంది తారలకు అసలు మొదళ్ళకంటె చేతులమొదళ్ళే సుందరంగా సెక్సీగా వుంటున్నాయి! మొదటి షాట్ అక్కడే అరేంజ్ చేసుకుంటున్నారీమధ్య మరీకొందరు నిర్మాతలు గతిలేక! జాకెట్ విప్పి పారేసి నవ్వేట్టి అక్కడొక్కచోటే సుబ్బరంగా కడుక్కు చక్కావచ్చిందీ మధ్య ఓమేకప్‌రూములో ఓఫోటో తార!

చెడిపోవడం అన్నది ఆడదాని స్వతస్సిద్ధమైన బుద్ధిమీద ఆధారపడి వుంటుందా? లేక పరిస్థితులమీద ఆధారపడి వుంటుందా?

ఎక్కువగా పరిసరాలిచ్చే అవకాశాలమీద ఆధారపడి వుంటుంది. అటు బోట్ హౌస్‌లో ఆర్థికమైన అంతస్తూ అందమూ వున్న కుర్రాడూ, ఇటు అత్తగారు అమె అన్నగారింటికని వెళ్ళడమూ, ఆఫీసుకుపోయిన భర్త సాయంత్రం ఆరుగంటలదాకా రాడన్న ధీమా యిన్నీ కలిసొస్తే మనస్సు చెడీ చప్పుడూ లేకుండా చల్లగా పాకిపోయే నల్లత్రాచులా బోట్‌హౌస్‌కేసి పోకుండా వుండలేదు! అతగాడుకూడా నాలుగైదుసార్లు యిటుచూస్తే యిక అంతే! వెనకనుంచి వంటింటి గదిలో స్టార్టయిన పెనుగులాట బెడ్ మీదకు చేరిపోతుంది.

ఎడిటర్స్ మెయిల్

కె. ఎస్. ఆర్. స్వామి —రాజమండ్రి

తొలి స్నేహం తొంభై ఏళ్ళు అంటారు. **అదేమిటో** వివరంగా చెప్పగలరా? అందు**లో** నిజంగా సత్యం వుందంటారా?

వుంది. చెప్పగలను. కాని ఎర్రమిల్లి నరసింహంగారు "మీ జవాబులు చాంతాళ్ళు"లా పెరిగిపోతున్నాయని అధిక్షేపించారు. కాని చెప్పక తప్పదుగా ఎంత పెరిగినా. నాకు పదేళ్ళ వయస్సు వచ్చేంతవరకూ ఓక్లాస్‌మేట్ వుండేది. అప్పట్లో శారీరకమైన కలయికలకు చెందిన వూహలు మాయిద్దర్లోనూలేవు. కాని ఎంతో అభిమానించుకున్నాం. రోజూ సాగనంపే వాణ్ణి స్కూలునుంచి రెండుమైళ్ళ దూరంలో వున్న యింటివాకా. ఆతర్వాత ఆమె ఏమయిందో నాకు తెలియదు. నేను ఏమయానో ఆమెకు తెలియదు. పదేళ్ళ క్రితం మద్రాసులో జరిగింది ఓ విచిత్ర సంఘటన. నేనూ కృష్ణకుమారి సోదరులూ కలిసి బీచ్‌రోడ్‌లో పోతున్నాం. ఎదురుగా ఓకారు వస్తోంది. ఓ మిల్టరీ ఆఫీసరు డ్రైవ్‌చేస్తున్నాడు. పక్కన ఓసుందరి కూర్చుంది. పరమ నలుపు. పెద్ద పెద్ద తెల్లటి కళ్లు—నల్లటి కుర్లు. ఎత్తు ఆరడుగులుంటుంది. రంగు తేడా లేదనుకుంటే నిజంగా భువికి షికారు కొచ్చిన దివికి చెందినరంభ. "అమ్మ! ఎంత బాగుందిరా!" అన్నాను కొంచెం గట్టిగానే నన్ను నేను అదుపులో వుంచుకోలేక ఆకారు మాముందునుంచి పొసై పోతుండగా!—అంతే! నామాట విన్నట్టుగా ఆకారు యాభై గజాలు వెళ్ళి ఆగిపోయింది. మిల్టరీ ఆఫీసరు తపామని దిగాడు కార్లోంచి మాకేసిచూస్తూ. కృష్ణకుమారి సోదరులకు గుండెలు కొట్టుకున్నాయి. నన్ను పారిపోమ్మన్నారు. ముగ్గురం కలిసి బీచ్‌లోకి పారిపోయాం. ఇంక మేము దొరకము అనుకుంటుంటే సరాసరి మాదగ్గరకే వచ్చేశాడు ఆ ఆఫీసరు. ముగ్గురికీ ప్రాణాలు పైకిపోయాయి. సరాసరి మాదగ్గరకు వచ్చి "ఆర్ యు తెలుగు పీపుల్?" అన్నాడు. ఎవరూ నోరెత్తలేదు మాలో. నేనూ ఎత్తలేదు! చివరికి నేనే ధైర్యంచేశాను 'YES' అన్నాను. మీలో ఎవరేనా శర్మ అనే పేరుగలవాడున్నాడా అన్నాడు అయన. యీప్రశ్నకు నాకు అర్ధందొరకలేదు. అసలు నామీద కోపంవుండాలి గాని నాపేరు ఎలాతెలుసు అతడికి అన్నఅనుమానం వచ్చేసింది. మరింత ధైర్యం చేశాను "నాపేరేశర్మ"అని చెప్పేసి. అంతే. అయన చప్పట్లుకొట్టాడు. ఆ అమ్మాయి పరుగెత్తుకు చక్కావచ్చి "మీది మానేపల్లేనా" అంది. "అవును" అన్నాను అప్పటికీ అర్ధంగాక. "ఓ! నువ్వేనా! ఎన్నాళ్ళకి చూశాను" అంటూ మొగుడిఎదురుగానే కౌగిలించుకుని గిరగిరాతిప్పేసింది బాల్య స్నేహితురాలు! తర్వాత ఆరాత్రి అదేకార్లో ఆ ఇంటికి వెళ్ళాం. డిన్నరిచ్చారు మందుతోసహా! తర్వాతికథ మామూలే. తొంభైయ్యేళ్ళు పోయినా మరచిపోలేం! అది సహజం!

సభలు సమావేశాలు



కొంతమంది కవులు వర్ణించినట్టు యివి రంభోరువులుకావు, అరటి మానులూకావు. శేషం వెంకటపతి చెప్పిన ఏనుగు తొండాలు యివి. ఎత్తినంత వరకూ చూస్తే ఆ తర్వాత వూహించుకోవచ్చు ప్రేక్షకులు పెద్దనోరెక్కడున్నదీ ఆక్కడ దంతాలన్నవి కూడా వున్నదీ లేనిదీ! "తగినంత" పర్పస్ లేకుండా ఏ ఆడదీ తానకు తానుగాఎత్తిచూపించదు. అంతగా ఎత్తినా కొంతగాకూడా లేవలేని మగాళ్ళుకూడా ఎందరో లేకపోలేదు! చూద్దాం జయలలిత ఎవరి కోసం యింతగా పైకెత్తిందో 'అన్నదమ్ముల శపథం'లో!!

గుంటూరులో మయసభ

"ఫిలిమ్ కల్చరల్ అసోసియేషన్ వారి ఆహ్వానంమీద ఫిబ్రవరి 6వ తేదీన కాగడాశర్మ గుంటూరు వచ్చారు. ఎన్నాళ్ళనుంచో కాగడాశర్మను చూడాలనీ, ఆయనతో సరదాగా ఒకరోజు గడపాలనీ ఆశించిన వందలాది అభిమానులకు ఆరోజు మరపురానిరోజు. అలాగే కాగడాశర్మకుకూడా. తుది పలుకులలో ఆయన కూడా అదే చెప్పారు. లైన్స్‌క్లబ్‌లో రెండు గంటలపాటు జరిగిన గెట్‌టుగెదర్ సమావేశంలో ప్రతిప్రశ్నకూ సభికులంతా పగలబడి నవ్వేలా జవాబిస్తూ పత్రిక ద్వారా తానుసాధించుకున్న పేరు ప్రఖ్యాతుల్ని ప్రత్యక్షంగా కూడా నిరూపించుకున్నారు. "లైన్స్‌క్లబ్" తరపునా ఫిలిమ్ కల్చరల్ అసోసియేషన్ తరపునా మెమొంటోల నందుకున్నారు శర్మ. ఈ సరదా సమావేశం తర్వాత శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో చక్కని మందు పార్టీని ఏర్పాటుచేసారు. పత్రికలలో మందు గురించి ఎన్నెన్నో కబుర్లుచెప్పే కాగడా శర్మ ఆపూట బీరు మాత్రం సేవించడం ఒక విశేషం! మయసభ అంత అందంగా జరిగాయి కార్యక్రమాలు. ఈ కార్యక్రమాల నిర్వాహకులు శ్రీ ఆంజనేయులు శ్రీ హర కుమార్ ప్రభృతులు కాగడాశర్మకంటె "రసహృదయుల"ని నిరూపించుకున్నారు!

ఇంకొల్లులో వస్త్రాపహరణం

పోతే, ఈ కార్యక్రమాలు మయసభ కంటే అందంగా జరిగాయన డానికి ఒక కారణం వుంది. మయసభ ఎంత అందంగావుందో ద్రౌపది వెక్కిరింపు నవ్వుకూడా అంత ఘోరంగానే వుంటుంది మరి. అదే రోజు సాయంత్రం చీరాలదగ్గర ఇంకొల్లులో జరిగిన "చింతామణి" నాటక ప్రదర్శనకు ముఖ్య అతిధులుగా వెళ్ళాలి కాగడాశర్మా కుమారి రోజారమణీ. షూటింగ్ నిమిత్తం గుంటూరుకు వచ్చిన రోజారమణి, ఆరోజు ఆ నాటకంలో ముఖ్య అతిధిగా పాల్గొంటానని అంతకు పదిహేను రోజులముందే ప్రోమిస్‌చేసి కూడా లాస్ట్‌మినిట్‌లో దగాచేసి రాలేను పొమ్మంది. దర్శకుడు లక్ష్మీదీపక్, నటుడు త్యాగరాజు, నటి అనిత కూడా ఆరోజున ఆనాటక ప్రదర్శనలో ముఖ్య అతిధులు. వారంతా వచ్చారు. కాగడాశర్మ వెడుతున్నాడు. రోజారమణిరానంది! నాటక నిర్వాహకులు రోజారమణి పేరుమీదకూడా బాగా పబ్లిసిటీ చేసుకున్నారు. ఓపెన్ యైర్ థియేటర్లో "చింతామణి" నాటకంలో ఒక్కొక్క పాత్రలో ముగ్గురేసి మహానటులు నటిస్తున్నారు. మాధవ పెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వర్రావు, నాగరాజు, లలితబాబు, కుమారి సుజాత పద్మాంజలి వగైరా ఎంద రెందరో ఉన్నారు పాత్రధారులుగా. నిర్వాహకుల మీద ప్రేక్షకులు కుర్చీలు చేత్తోపట్టుకుని విజృంభించారు—రోజారమణి ఏది? అని! 20 వేలమంది ప్రేక్షకులు నిర్వాహకులు ఛీట్ చేసారన్న ఆవేశంతో వేదిక మీదకు వురికితే జరిగేదేమిటి? నాటకంలో నటిస్తున్న నటీమణుల బ్రతుకులేమిటి? అన్నభయం కాగడాశర్మను కంగారు పెట్టేసింది. శ్రీశర్మ మైకు తీసుకున్నాడు. రెండే రెండు నిమిషాలు మాట్లాడాడు 20 వేలమంది ప్రేక్షకుల్నీ ఉద్దేశించి.గుంటూరులో అంటే,మయసభ తర్వాత కాగడాశర్మను వెక్కిరించిన రోజారమణికి నిజంగా యీరెండు నిమిషాల ప్రసంగమూవస్త్రాపహరణమే!హర్షధ్వానాలతో దద్దరిల్లి పోయింది ఓపెన్ ఎయిర్ థియేటర్! నిర్వాహకుల మనసులు కుదుటపడ్డాయి. ఆతర్వాత ప్రసంగించిన త్యాగరాజు- "కాగడాశర్మ చెప్పినట్టు సంస్కారం లేని ఆర్టిస్టు ఆర్టిస్టు కాదు"—అన్నారు.

విచిత్ర మేమిటంటే! అంత ఆపత్సమయంలో ఆదుకున్న కాగడాశర్మకు మళ్ళీ కనపడలేదు నాటక నిర్వాహకులు! తక్కిన ముఖ్య అతిధులబ్రతుకూ అంతే అయింది. తేడా చూపలేదు నిర్వాహకుడు వెంకటేశ్వర్రావు అన్నాయన!! నాటకాల వాళ్ళ పద్ధతులే అంత అని ఓదార్చారు అభిజ్ఞులు! కార్లో వెళ్ళిన కాగడాశర్మ (శ్రీ శర్మతో కాగడా పబ్లిషర్ శ్రీడాక్టర్, ప్రఖ్యాత నవలా రచయిత శ్రీ నారాయణరెడ్డి, ప్రముఖ తారల సెక్రటరీ శ్రీ సారధి కూడా వున్నారు) "ఇంకొల్లు" నుంచి బస్‌లో చీరాల చేరుకున్నారు!

చీరాలలో కురుక్షేత్రం

కురుక్షేత్ర సంగ్రామం పంజాబ్‌లో జరిగిందో, హర్యానాలో జరిగిందో నాకైతే సరిగ్గా తెలియదుకాని చీరాల్లో ఆరోజు జరిగిందన్నది మాత్రం నాకు తెలుసు. ఫస్టుక్లాస్ టిక్కెట్స్ లేవన్నారు స్టేషన్ వాళ్ళు. గత్యంతరం లేక సెకండ్‌క్లాస్ టికెట్స్ తీసుకుంది

(తరువాయి 14వ పేజీలో)

సభలు సమావేశాలు

(13వ పేజీ తరువాయి)

కాగడాశర్మ బృందం. తమకు ఫస్ట్‌క్లాస్ టికెట్స్ లేవనిచెప్పిన స్టేషన్ వాళ్ళు అప్పటికప్పుడు అక్కడికక్కడ మరో వి. ఐ. పి. లకు ఫస్ట్‌క్లాస్ టిక్కెట్స్ ప్రొవైడ్ చెయ్యడంతో సైంధవుడ్ని చంపడానికి శపధంచేసిన సవ్యసాచిలా విజృంభించాడు కాగడాశర్మ. ప్లాట్ ఫారంమీదవాళ్ళు వందమంది చేరారు. రైల్లోంచి దిగొచ్చి రెండువందలమందిమూగరు. ఊళ్ళోకి ఉప్పంది పోయి మరో రెండొందలమంది వచ్చేశారు. యుద్ధం కాదుగాని వాగ్యుద్ధం పెరిగిపోయింది. వెళ్ళిపోవాల్సిన రైలు కాస్సేపు కదల్లేదు. మొత్తంమీద సాధించాడు కాగడాశర్మ ఫస్ట్‌క్లాస్ టిక్కెట్లు.పైగా తనచుట్టూచేరిన అయిదారు వందల మందిని ఉద్బోధించాడు చచ్చుగా బ్రతకవద్దనీ, అవినీతిని పీకపట్టుకుని పిసికేసి స్టేషన్ లోంచి రోడ్డుమీదికి విసిరెయ్యమనీ!

—జగన్

కొత్త సంగతులు

(2వ పేజీ తరువాయి)

కొనుక్కున్నవాళ్ళు అన్నారు "ఎంతయినా యిస్తాం పూర్తిచేసి యిస్తే" అని.అప్పుడు దిగాను నేను రంగంలోకి. చెప్పిన తేదీకి పూర్తిచేశాను. విడుదల చేయించాను"—

ఆదీకధ!

తిరిగి ప్రారంభించాడు కృష్ణ "నా రెమ్యూనరేషన్ కూడా నేను అడక్కుండా నటించాను. డబ్బింగ్ చూసుకున్నాను. రీరికార్డింగ్ చూసుకున్నాను. మిక్సింగ్ చూసుకున్నాను. మీరు సమీక్షలో రాసిన శస్త్రాస్త్రాల ట్రిక్కులు తియ్యడానికి కూడా యింక డబ్బులేదు. ప్రిస్టేజి నిలుపుకున్నాను. చెప్పిన తేదీకి కొనుక్కున్న వాళ్ళకి డబ్బొలిచ్చి!"—కంటిన్యూ చేశాడు కృష్ణ!

"ఇలా యిరుక్కున్నాను నేను కురుక్షేత్రంలో. ఇక ముందు యిలాటి తలనొప్పులు తెచ్చుకోను. నాది కానిదాన్ని నానెత్తిని వేసుకోవలసి వచ్చిందని ఎందరికి తెలుసు, ఎవరికి తెలుసు? ఇలా చెప్పి మాత్రం ఎందర్ని నమ్మించగలను?"

"ఇప్పుడింతకీ ఏ లోపాలోపాలు వున్నా కురుక్షేత్రం రిజుల్టు ఏమిటి? "—అడిగాడు శర్మ.

ఆంధ్రాకు కొనుక్కున్న వాళ్ళకి నష్టం రాదు. లాభాలు వస్తాయన్న నమ్మకం వుంది. నైజాంలో కూడా లాభాలు వస్తాయి. సీడెడ్ నెల్లూరు విశాఖ శ్రీకాకుళం కొనుక్కున్న జయలక్ష్మినాగేశ్వరావుగారికి కొంత నష్టం రావచ్చు. అది కూడా నాప్యూచర్ చిత్రాల్లో నేను భర్తీ చేస్తాను ఆయనకు—"— యీ కృష్ణ జవాబు విని స్థంభించి పోయాడు కాగడాశర్మ! (నిజానికి కాగడాశర్మా కృష్ణా కలుసుకునేది ఆర్నెల్లకో మూణ్ణెలకో ఓసారి)

"మరి శోభన్‌బాబు గొడవేమిటి?"— ప్రశ్నించాడు శర్మ!

"గొడవల్లోకి పోతే చాలా వుంటాయి గొడవలు, ఇదాకాచెప్పారుగా యీయన యీయువతరం ఒకటిగా వుండాలని.అలాగే వుండదల్చుకున్నాను. కామెంట్సూ విమర్శలూ వద్దు. ఎవరేమిటన్నది ఎవరికి వాళ్ళకి తెలుసు!—"

భరాటూలు

హీరో కృష్ణకు కాగడా హెచ్చరిక

హీరోకృష్ణ "తేనెమనసుల"తో పరిచయమయాడు. శ్రీదూండీ లిఫ్టుతో నిలబడ్డాడు, ఆతర్వాత మఫ్ఫయ్ నేఖై పిక్చర్లు వచ్చి పడిపోయాయి మీద. తట్టుకోలేకపోయాడు అటు శ్రమకీ,యిటుకీర్తికీ కూడా. విజయనిర్మల్ని పెళ్ళిచేసుకున్నాడు. రియాక్షన్ వచ్చింది దేశంలో. నిజానికి దేశానికి చెందిన సమస్యకాదిది. కాని వచ్చేసింది. వచ్చేస్తుంది అంతేగదా మరి! ఒక అందగత్తె మొగుణ్ణి ఒదిలేసీ, ఒక అందగాడు (ఎందరో ఆడపిల్లలు ఆరాధిస్తుండగా) పెళ్ళాన్ని ఒదిలేసీ తమతమ ఆశలకూ ఆశయాలకూ భిన్నంగా పెళ్ళి చేసుకోకూడదు! న్యాయమే మరి!! అంతే, ఆతర్వాత వరసగా ఆ యిద్దరూ నటించిన చిత్రాలన్నీ ఫ్లాపులు! 'అగ్నిపరీక్ష' కడపటిఫ్లాపు! కాని ఫ్లాప్ కాలేదు — కనకదుర్గ కాపాడింది కొంతగా కధను మార్చేసి!! అందుకు కాగడా శర్మకారకుడు కాడు!!

తర్వాత మోసగాళ్ళకు మోసగాడు తీశాడు కృష్ణ. అది తెలుగు చలన చిత్ర జగత్తులో ఒక వెరైటీ. కృష్ణ సాహస కృత్యాలకీ, కలర్‌కీ, గుర్రపు స్వారీలకీ, దానికీ దీనికీ ఎన్నిటికో జోహారు అన్నారు ప్రజలు! ఆ చిత్రం బాక్సాఫీసు బద్దలు కొట్టింది. మళ్ళీ నిలబడ్డాడు కృష్ణ. అగ్నిపరీక్షలో పడకపోయినా ఆ చిత్రంలోనే పడింది తొలిసారిగా కాగడాశర్మ పేరు ప్రొడక్షన్ ఎడ్వైజర్‌గా! ఆ తర్వాత పడలేదు. అవసరం లేదు! శర్మ తప్పుకున్నాడు. కృష్ణ అన్నదమ్ములు విజృంభించారు. పెద్దపెద్ద చిత్రాలు తీశారు. సంచలనం సాధించారు. "పండంటి కాపురం" సూపర్‌హిట్, కారణంఎవరు? రంగారావూ జమునా అన్నారు అనేకులు. "దేవుడుచేసిన మనుషులు" సూపర్‌హిట్. కారణం ఎవరు? ఎన్.టి. రామారావూ జగ్గయ్యా అన్నారు అనేకులు. "సీతారామరాజు" హిట్‌పిక్చరే. కారణం ఎవరంటే జగ్గయ్య అంటూ కృష్ణ కూడా బాగానే చేశాడన్నారు ఆ అనేకులే! సీతారామరాజు తర్వాత కృష్ణ (తనుగా తియ్యకపోయినా ప్రజలు అన్నమాటప్రకారం)కురుక్షేత్రంతీశాడు.దానిబలంఏమిటంటే "నా బలమే" అన్నాడిప్పుడు శోభన్‌బాబు! శోభన్‌బాబువల్ల జిల్లాలు అమ్ముడు పోయాయట! గత సంవత్సరంనుంచీ ఆయన చిత్రాలన్నీ వరుస దెబ్బలు తింటుంటేకూడా!! పండంటి కాపురం హిట్టయిందే తప్ప పేరు రంగారావూ జమునా కొట్టేశారు. వాళ్లు లేకపోతే ఏముంది అన్నారు ప్రజలూ పరిశ్రమా కూడా! దేవుడు చేసిన మనుషులు హిట్టయిందేతప్ప పేరు ఎన్. టి. ఆర్. కొట్టేశాడు సహజంగా పెద్ద హీరో గనుక. ఏమైనా కాస్త పేరు కృష్ణకు మిగులుతుందనుకుంటే ఆకాస్తా జగ్గయ్య కొట్టేశాడు! సీతారామరాజులో మేగ్జిమమ్ మార్కులు జగ్గయ్యవీ తదితరమైన మార్కులు కధాకధనానివీకృష్ణవీ అయాయి.

కురుక్షేత్రాన్ని గురించి బాహాటంగానే వీధిని పడ్డాడు శోభన్‌బాబు "జిల్లాలు అమ్ముడుపోవడానికి తనపేరు కారణమ"ని!

ఎక్కడుంది పేరు యింక కృష్ణకి! దేనికి తియ్యాలి యింతింత పెద్ద చిత్రాలు? తీసెనుబో—తనకు గాను తనకేమంత పేరు దక్కింది గనుక శ్రమతప్ప!! కష్టంతప్ప!! నలుగురి నోళ్ళలో ప్రజ్ఞ తనది కాదన్న ఆపోహలకు చెందిన నలుగుడు తప్ప!!!

కాగడది ఒక హెచ్చరిక కృష్ణకు! మోసగాళ్ళకు మోసగాడు నీవల్లనే అఖండ విజయం సాధించింది. నీవల్లనే నిలబడింది. నీ ప్రజ్ఞా పరాక్రమం కారణంగానే రాణించింది. అలాటి చిత్రాలు తక్కువ బడ్జట్‌లో పది తీసుకుంటే, పది చేస్తే పోదూ!

పోతుంది. కాని అప్పటి కృష్ణ వేరు. యిప్పటి కృష్ణవేరు.అప్పటి మనుషులువేరు ఇప్పటి మనుషులు వేరు. ఇవన్నీ అర్ధం కావు—కాక పోవచ్చుకూడా కృష్ణకు! అందరి హీరోలతో పడడం లేదు. కొందరు హీరోయిన్లతోకూడాపడడంలేదు! కూడా తిరిగేతదితర ఆర్టిస్టుల్లోకూడా "ఏదో భావం" ఎలాగూవుండనే వుంది. ఎందుకు చిత్రాలు వీళ్ళందరితో!!

కృష్ణ ఎవరికంటె అధికుడు కాదు. ఎవరూ కృష్ణకంటె అధికులుకారు. కృష్ణకు తానే అధికుణ్ణని అనిపిస్తే—యీనాడు—అది కృష్ణ తప్పుకాదు!!

పెద్ద పెద్ద పెద్ద చిత్రాలు అనవసరం. ఈనాడు చిన్న చిన్న వెరైటీ చిత్రాలు అవసరం. శివాజీలు కాదు కావలసింది—సొగసైన సుందరమైన—సంచలన కారణం కాగల చిత్రాలు!! *

ఓమనిషీ తిరిగిచూడు

(4వ పేజీ తరువాయి)

తరం మోహన్‌బాబు మురళీమోహన్ ఈశ్వర్రావు ఏదో సాధిస్తారనుకుంటే వాళ్ళు సాధించేదేమీ లేకపోగా కధను పీత నడక నడిపించారు. పైగా వృద్ధుడైన ఆ యువకుల తండ్రి కధాంతాన విజృంభించి ధనమదాంధుణ్ణి తెగేసి సెబాష్ అనిపించుకుంటాడు. వయస్సు మళ్ళినవాళ్ళు వెనక్కిపొండి, యువతరం దేశాన్ని తీర్చిదిద్దుతుంది అంటున్న శ్రీజలగంవెంగళరావుగారు యీసినిమా చూస్తే చివరికియువతరం ఎంత నిస్తేజమైపోయిందో వృద్ధులెంత విజృంభించగలరో ఒప్పుకుని తీరతారు: కాగా యువతరంమీద ఏదో చెప్పబోయి ప్రోత్సహించబోయి దాసరి తను చెప్పదల్చింది తనే మరిచిపోయి ఏం చెప్పాలో తెలియక ఏదోచెప్పారు, ఏంచూస్తున్నామో ఎందుకు చూస్తున్నామో మనకు ఊహకందని రీతిలో!

శోభన్ స్టేట్‌మెంట్

(15వ పేజీ తరువాయి)

యిప్పుడు శోభన్‌బాబు కృష్ణపాత్రబ్రతుకు కూడా! శోభన్‌బాబు పశ్చాత్తాప పడుతున్నాడు అంత ఘనంగా నిర్వహించిన ఆ పాత్రను చూసుకుని యిప్పుడు!

"మగాళ్ళంతా మగాళ్ళే. కాని మగతనాన్ని కొంతపైమైనా నిలబెట్టగలిగిన, కొట్టిపారెయ్యగలిగిన,మగాళ్ళు కొందరే వుంటారు"అంది ఓరోజున మంజుల కాగడాశర్మతో. అడుగడుగునా భయపడుతూ అపాలజీలు చెప్పకుని బ్రతికే బ్రతుకుఅందరికీరాదు.కొందరికేవస్తుంది గొప్పగా రాణిస్తూ కూడా! ఏంచేస్తాం! అదంతా ప్రజల దయ!!

శోభన్‌బాబు నటించినందువల్ల 'కురుక్షేత్రం'చిత్రం తెగ అమ్ముడుపోయింది జిల్లాలవారీగా! అది ఆయనకు గర్వకారణమే మరి! పోతే శోభన్‌బాబు పాత్రను మాత్రంఒప్పుకోలేదు ప్రజలు!! దుర్మార్గంగా లేదూ!!

వైవిధ్యం కనిపించే పురాణపాత్రలుకూడా చెయ్యాలని పాపం— శోభన్‌బాబుకి ఎంతో కోరిక. ఆ కోరికమేరకే చేశాడు కురుక్షేత్రంలో. కాని రామారావుగారుకర్ణ తీస్తున్నారని తెలిస్తే ఎట్టి పరిస్థితులలోనూ 'కురుక్షేత్రం'లో చేసి వుండేవాడు కాడు! వైవిధ్యం అక్కర్లేదనుకునేవాడు! పురాణ పాత్రలకు గుడ్ బై కొట్టేసి వుండేవాడు— ప్రత్యేకించి 'కురుక్షేత్రం'లో!

ఇందిరాగాంధీనీ జగ్‌జీవన్‌రామ్‌నీ మించిపోయారు సినిమా వాళ్ళు! పిల్లి గుడ్డిదైతే ఎలక ఏదైనా చూపిస్తుంది! పిల్లులకు కాగడా సానుభూతి! ఎలకలకు జోహార్లు!!!

చక్రధారి సమీక్ష

'చక్రధారి' చూసి విస్తుబోయాడు కాగడాశర్మ. ఫరవాలేదు. ఆ రకం పాత్రల్లో మొదటిసారి బాగా చేశాడనిపించుకున్నాడు అక్కినేని. కన్నబిడ్డను భక్తి పారవశ్యంతో తనకాళ్ళ క్రిందే త్రొక్కిచంపేసే సీను చాలా బాగా పండింది. దర్శకుడు మధుసూదనరావు ఉపజ్ఞా మేధస్సూ, నాగేశ్వర్రావు పట్టుదలా ఆ పసివాడు అందంగా చక్కగా వుండడంఆసీనురక్తికట్టడానికీ దుర్భరం అనిపించక పోవడానికీ కారణాలు. నిజానికి వాణిశ్రీ అక్కినేనికంటె బాగా నటించి అక్కినేని పాత్ర పోషణకు పరోక్షంగా సహకారమిచ్చింది! జయప్రద హేపీసాంగ్‌లో బాగుంది. ఆ తర్వాత మామూలే. కామెడీకూడా పండలేదు. అంతా పాత కంపే. మొత్తంమీద యిలాటి పాత్రల్లో అక్కినేని నిలబడగలడు అనిపించుకున్నాడు కొంతలో కొంతయీ చిత్రంతో.

చక్రధారి సినిమా చూశాక "సిరిసిరిమువ్వ" చూశారు మద్రాసు పాత్రికేయులు. సిరిసిరిమువ్వలో చంద్రమోహన్‌తో పోల్చకూడదు చక్రధారిని అనవలసి వచ్చింది "సిరిసిరి మువ్వ" చూశాక! ఏం చేస్తాం — అభిమానాలు ఎలా చచ్చినా నిజం అంతేగా మరి!

నిప్పు రవ్వలు

చాణక్య చంద్రగుప్త, దాన వీర శూర కర్ణ షూటింగులు పూర్తికాగానే రామకృష్ణ సినీ స్టూడియోస్‌ను 'లాక్'చేసి పారేశారు ఎన్. టి. ఆర్! మళ్ళీ తన స్వంతచిత్రం ఏదైనా తీస్తేనే తెరుస్తారు కాబోలు! శ్రీ రామారావుగారిప్పుడు నాలుగైదు బయటి నిర్మాతల చిత్రాల్లో నటిస్తున్నారు. చిత్రమేమిటంటే ఆ చిత్రాలన్నీ అవుట్‌డోర్స్‌లోనే తయారౌతున్నాయి. సత్యచిత్ర వారిచిత్రం మైసూరు ప్రాంతాల అడవుల్లో సాగుతోంది. నిర్మాతలందరూ అవుట్‌డోర్స్‌కి అలవాటుపడిపోయిన తరుణంలో అన్నేసి లక్షలు ఖర్చుపెట్టి మద్రాసును కాదనుకుని హైదరాబాద్‌లో స్టూడియోలు ఎందుకు! ప్రజల డబ్బు ఖాళీ గోడౌన్స్‌లో, 'లాక్' పడ్డ గేట్లలోపల మురిగిపోవాలా? స్టూడియోలుకూడా ఫాక్టరీయాక్టు క్రిందకు వచ్చివుంటే రామారావుగారు స్టూడియో ఎలా మూసెయ్యగలిగినట్టు! కాగా పెర్మనెంట్ ఎంప్లాయీ ఒక్కడూ లేడనుకోవాలా — ఆర్నెల్లపాటు నిర్విరామంగా రెండుచిత్రాలు తయారయాక?! ఎప్పుడు పిలిస్తే అప్పుడొచ్చి పనిచేసి, ఎప్పుడు పనిలేకపోతే అప్పుడు మూటా ముల్లే సర్దుకుని పోగలిగిన ఓ చలనచిత్ర పరిశ్రమకు చెందిన శ్రామికుడా—నీకు నా నమస్సులు!

* * *

శ్రీ అక్కినేని స్టూడియోలో ఆయన చిత్రాలూ తయారౌతున్నాయి. బయటి నిర్మాతల చిత్రాలూ తయారౌతున్నాయి. ఫ్లోర్స్ గోడౌన్స్‌కాకుండా పనిసాగుతూనే వుంది. స్టూడియో నిర్వహణకోసం అక్కినేని సొంతడబ్బు కూడా వేలకు వేళు వ్యయమౌతూనేవుంది. మూసెయ్యాలనుకుంటే అసలు కట్టడం దేనికి స్టూడియోలు అన్న నమ్మకం అక్కినేనిది. జనాన్ని పోగుచెయ్యడం, పని నడిపిస్తుండడం, నిర్విరామంగా వుండడం యివన్నీ 'షోమేన్‌షిప్'కు నిదర్శనాలు. అక్కినేనిలా కలకల్లాడుతూ స్టూడియోను కొనసాగించకుండా రామారావుగారు ఎందుకు తాళంవేసేసినట్టు!

* * *

ఎవరైనా తెలుగులో ఒకమంచి హాశ్య నటుడు పుట్టుకొస్తే అతగాణ్ణి ఆర్నెల్లు తిరక్కుండా అర్జంటుగా వెకిలివాణ్ణో వెర్రివెర్రి నవ్వులవాణ్ణిగా చేసెయ్యడంలో తెలుగు నిర్మాతకు సాటి మరొకరు రారు! బాపు భక్తకన్నప్పలో సారధికి ఒక చక్కని వెరైటీ రూపకల్పన యిచ్చారు. హాశ్యంతోబాటు ఆ పాత్రమీద సానుభూతినికూడా పండించారు. దాంతో సారధికి ఒకజీవితం ఏర్పడింది హాశ్యనటుడుగా. మొన్న ఒకచోట కనిపించాడు కాగడా శర్మకి. "ఏమిటి ప్రోగ్రెస్" అని ప్రశ్నించాడు శర్మ. "ఇరవై సినిమాల్లో చేసేస్తున్నాను" అన్నాడు సారధి. వెకిలి వేషాలు యిరవై కాదు ఎనభై వున్నా లాభంలేదు. మంచి పాత్రలన్నవి మూడున్నా చాలు! సారధి త్వరలోనే 'వెకిలి' నటుడుగా (కొంత మందిలా) వెనకబడిపోకూడదని ఆశిద్దాం. పదికాలాలపాటు మంచిపాత్రలు ఎన్నుకుని రేలంగిలా 'మంచి' నటుడుగానే మిగులుతాడని అనుకుందాం!

* * *

రామారావుగారికర్ణచిత్రానికిఅటూయిటూగా పదిహేను లక్షలు ఖర్చయితే ఆడబ్బు ఒక్క రాయలసీమ వ్యాపారంలోనే వచ్చేసింది ఆయనకు. ఆంధ్రా నైజాం మిగులు! కురుక్షేత్రానికి సుమారు యాభై లక్షలుఅయింది. అత్యధిక వసూళ్ళతో వందరోజులుసాగినా అంతడబ్బు రాబట్టుకోవడం కష్టమే అంటున్నారు వ్యాపారస్తులు. ఏది ఏమైనా "ఏడేమిటి రామారావుగారిమీద పోటీగా పురాణం తియ్యడమేమిటి" అనుకున్న వాళ్ళందరూ దిగ్భ్రాంతి పడిపోతున్నారు కురుక్షేత్రానికి వస్తున్న వసూళ్ళనూ కర్ణమీద ఖరాఖండీగా నిలబడ్డ విధానాన్నీ చూసి. కృష్ణ తొలివారం వసూళ్ళ పత్రికల్లో వేసుకున్నాడు ధీమాగా. పాపం రామారావుగారు వేసుకోలేక పోయారెందుకు అని అడుగుతున్నారు పాఠకులు! విడుదల రోజున రామారావుగారు 20 ప్రింట్లే విడుదల వేసుకో గలిగారు. కృష్ణ సుమారు అరవై ధియేటర్లలో విడుదల చేశాడు. ఒకదానిమీద ఒకటి పోటీ కావడం వల్ల రెండూ నిలబడ్డాయి. ఏదీ నిలబడే చిత్రంకాదు నిజానికి యీపోటీ లేకపోతే అంటున్నారు అభిజ్ఞులు!

శ్రీ రామారావుగారు తర్వాత విడుదలచేసిన పది ప్రింట్లకూ ఆయాప్రాంతాల్లో కురుక్షేత్రం పోటీలేకపోగా అక్కడ కర్ణ అంతగా విజయాన్ని సాధించలేకపోవడమే అభిజ్ఞుల వ్యాఖ్యకు ఆధారం! ఏమైనా ఆర్నెల్లుగా సాగిన ఉధృతం అలా అలా చల్లారి పోయింది. కలక్షన్లూ తగ్గుముఖం పట్టాయి! మరి పత్రికలవారికి మరేమి వుంటుందింక న్యూస్?!

* *



మనస్సు భయపెడుతుంది. ఒళ్ళు తొందర చేస్తుంది. చలానికి బాగా తెలుసు ఎక్కడ ఎంతగా నొక్కి దగ్గరకు లాక్కుంటే వయస్సులోవున్న పిల్ల ఎంతగా ఆపసోపాలు పోతుందో. తిమ్మిరి తీపీ ఎక్కడెక్కడికో ఏన్వర్లోకాలకో లాక్కుపోతుంటే రాళ్ళూ రప్పలూ అడ్డురావు పడుకుందుకు! తిమ్మిరి తీరిన తర్వాత తెలుస్తుంది ఎక్కడెక్కడ ఎంతెంతగా గుచ్చుకుపోయాయో రాళ్ళు! రామవిజేతావారి 'లంబాడోళ్ళ రాందాసు' లో చూడవచ్చు రోజారమణికి చెందిన యీ నాపరాళ్ళ శృంగార మర్మాల్ని!!

పిల్లులకు సానుభూతి: ఎలకలకు జోహార్లు

(9 వ పేజీ తరువాయి)

నెక్స్ట్ జనరేషన్ మా యిద్దరం ఒకటైతే మంచిదేగా అనుకున్నాడు. నిజానికి బ్రహ్మాండంగా రాణించాడు పాత్రలో. కాని ప్రజలు మేకని కుక్క కుక్క కుక్క అన్నారు పదే పదే. బ్రాహ్మణుడూ నల్లమేకా కథలా బానిస ఒప్పేసుకున్నాడు గత్యంతరం లేక శోభన్ బాబు కురుక్షేత్రంలోని తన పాత్ర "కుక్కే" అని! కాకపోతే యిస్తాడా పత్రికలకు యిప్పుడిలాంటి ప్రకటన!!

బ్రాహ్మణుడూ నల్లమేకా కథ తెలియని అమాయకులు వుండచ్చు కాగడా పాఠకులు కొందర్లో. ఓ బ్రాహ్మణుడు యజ్ఞానికని ఓ మేకను తీసుకువెడుతుండగా ఆ మేకను కాజెయ్యాలని నలుగురు దొంగలు ఓ ప్లానువేశారు. ప్లాను ప్రకారం మొదటివాడు "అయ్యా, బ్రాహ్మణులుకదా కుక్కను తీసుకుపోతున్నారేమిటి?" అని అడిగాడు. "ఛీ! కళ్ళు లేవురా – నీకు?" అన్నాడు బ్రాహ్మడు. మరో ఫర్లాంగుపోయిన తర్వాత రెండో దొంగ అడిగాడు అదే ప్రశ్న. అనుమానం వచ్చి మేక కేసి చూశాడు బ్రాహ్మడు. వీడికీ బుద్ధిలేదనుకుని ముందుకి సాగిపోయాడు. మరోఫర్లాంగు తర్వాత మూడో దొంగ మళ్ళీ అలాగే ప్రశ్నించాడు. యీసారి బ్రాహ్మణుడికే అనుమానం వచ్చింది తన మేకమీద! మరో ఫర్లాంగు తర్వాత నాలుగో దొంగ కూడా అలాగే ప్రశ్నించేసరికి మేకను దొంగలబారికి ఒదిలేసి "ఛీ! కుక్క!" అనుకుని చక్కాపోయాడు, ప్రజలు ఛా అన్న తర్వాత తన కృష్ణ పాత్రమీద తనకే అలాటి అనుమానం ఏర్పడి వుండచ్చు శోభన్‌బాబుకి! 'దేవదాసు' అంతగా ఫెయిల్ కావలసిన చిత్రం కాదు. పరిశ్రమలోని మహా మహులెందరో మెచ్చుకున్నారు. ప్రజలూ మెచ్చుకుని వుండేవాళ్ళు చూడనిస్తే! కాని చూడనివ్వలేదుగా! అలాగే జరిగింది

(తరువాయి 14వ పేజీలో)

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor: K. Kameswara Sarma Phone: 442036. Publisher: DOCTOR Phone: 441316

KAGADA 16 15-2-77 R. No. 8223/57 REGD. No. M. 7567 Re. 1

కాగడా

శోభన్ కు కర్ణ తీస్తున్నట్లు తెలియదా?
తెలియకుండానే ఒప్పుకున్నాడా పాపం!
స్వర్గారోహణ పర్వంలో నటీనటులిగా
తబ్బిబ్బులై ఒప్పుకుంటున్న చేదు నిజాలు



రెచ్చగొట్టి రంగంలోకి లాగారు

మరింత రెచ్చగొట్టాయి పత్రికలు